ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్ ) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

## రానున్న 5 రోజులు వర్షాలు



SUNDAY 18TH JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 287 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 18 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 288 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# నాకు శత్రువుల్లేరు

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
-నిరక్షరాస్యత, పేదరికం, కరువే నా శత్రువులు
-ఉన్న ఒక్క శత్రువునూ ఎన్నికల్లో ఓడించాను
-మారీచుడు ఏ రూపంలో వచ్చినా కట్టిపడేస్తాం
-జైపాల్‌రెడ్డి, జానారెడ్డి సమయంలో చెల్లినట్లు ఇప్పుడు చెల్లదు.. దెబ్బకు దెబ్బ తీస్తాం
-పంచడానికి భూముల్లేవు.. విద్యను మాత్రమే పంచగలుగుతాం: పాలమూరు సభలో సీఎం
-1,463 కోట్లతో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ సహా వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన



**మహబూబ్‌నగర్/జడ్చర్ల, జనవరి 17 :** తనకు శత్రువులంటూ ఎవరూ లేరని, సమాజంలోని నిరక్షరాస్యత, పేదరికం, కరువే తన శత్రువులు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శత్రువు అనుకునే ఒక్క వ్యక్తినీ 2023లోనే ఓడించానని తెలిపారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి.. ట్రిపుల్ ఐటీ సహా రూ.1,463 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంవీఎస్ కాలేజీ మైదానంలో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతి బాట బహిరంగ సభలో మాట్లాడారు. "రాజకీయ ప్రత్యర్థులు ఉంటే ఎన్నికల్లో ఓడించినం. 2024లో పార్లమెంట్‌లో గుండు సున్నా ఇప్పించిన. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్‌లో వాళ్ల ఎమ్మెల్యేలు చనిపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించుకున్న. సర్పంచ్ ఎన్నికల్లో 66% గెలిపించుకున్న. నా శత్రువులు అక్షరాస్యత లేకపోవడం, పేదరికం, మహిళలకు అన్యాయం. విద్యార్థులకు నష్టం చేసేటోళ్లు, చదువుకోకుండా ఊరిమీద తిరిగేటోళ్లు నా శత్రువులు" అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పాలమూరు బిడ్డకు వ్యూహం తెలుసునని, ఎత్తుగడ, దెబ్బకు దెబ్బతీయడమూ తెలుసునని అన్నారు. ఆనాడు జైపాల్‌రెడ్డి, జానారెడ్డి సమయంలో చెల్లినట్లు ఇప్పుడు చెల్లదని హెచ్చరించారు. మాయలేడి ఏ రూపంలో వచ్చినా పాలమూరు ప్రజలు గుర్తు పడతారని, కర్రుకాల్చి వాత పెడతారని చెప్పారు.

# పుర పోరుకు పార్టీలన్నీ సై

### ఇప్పటికే కాంగ్రెస్ ప్రచారం ప్రారంభం
### పట్టణాల్లో పాగాకు బీజేపీ వ్యూహం
### ప్రభుత్వ వ్యతిరేకతపైనే బీఆర్ఎస్ ఆశలు



## వలసలే బెంగాల్‌కు
# పెద్ద సమస్య

వలసలే బెంగాల్‌కు పెద్ద సమస్య
ఈ పాపం మమతా బెనర్జీదే.. చొరబాటుదార్లతో బెంగాల్‌ను నింపేశారు
తరచూ మత ఘర్షణలకు కారణం ఇదే
'ముంబై' ఫలితమే బెంగాల్‌లో సాధిస్తాం
బీజేపీ వెంటే జన్ జీ తరం : ప్రధాని మోదీ



**మాల్దా (పశ్చిమబెంగాల్), జనవరి 17 :** అక్రమ వలసలతో బెంగాల్‌ను అధికార తృణమూల్ కాంగ్రెస్ నింపివేసిందని ప్రధాని మోదీ ఆరోపించారు. దీనివల్లే బెంగాల్ తరచూ మత ఘర్షణల్లో చిక్కుకుంటోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వలసలే బెంగాల్‌కు ఇప్పుడు పెద్ద సమస్యగా పరిణమించాయని, బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే చొరబాట్లు, చొరబాటుదారులను అణచివేస్తుందని మోదీ అన్నారు. శనివారం బెంగాల్‌లో పర్యటించిన ఆయన, తొలి వందేభారత్ స్లీపర్ రైలును మాల్దాలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు బెంగాల్‌లోని హవ్‌డా నుంచి అసోంలోని గువాహటి వరకు నడుస్తుంది. పూర్తిగా ఏసీ కోచ్‌లతో దీనికి సిద్ధం చేశారు. మాల్దా వేదికగానే రెండో తరానికి చెందిన నాలుగు అమృత్ భారత్

## ఎన్‌కౌంటర్‌లో నలుగురు
# మావోయిస్టుల మృతి

ఛత్తీస్‌గఢ్ అడవుల్లో ఘటన.. తప్పించుకున్న పాపారావు?



## నల్లమల సాగర్‌పై కేంద్రానికి
# తెలంగాణ షాక్



తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నీటి పారుదల ప్రాజెక్టుల వివాదం మరోసారి ముదిరింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 'నల్లమల సాగర్ణ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (ఞూ=) ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వం గట్టిగా డిమాండ్ చేస్తోంది. ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, ఈ అంశంపై కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు తెగేసి చెప్పింది. ఒకవేళ ఏపీ తన డీపీఆర్ ప్రక్రియను ఆపకపోతే, ఈ నెల 30న ఢిల్లీలో జరగనున్న అత్యున్నత స్థాయి కమిటీ సమావేశానికి తాము హాజరుకాబోమని తెలంగాణ ఇరిగేషన్ కార్యదర్శి రాహుల్ బొజ్జా స్పష్టం చేశారు.

# నాకు శత్రువుల్లేరు

మారీచ, సుబాహుడిలా బావబామ్మర్దులు..

తాను ఆదిలాబాద్‌లో చనకా–కొరాటా, సదర్‌మాట్ బ్యారేజీలను ప్రారంభిస్తే.. తాము సిద్ధం చేసిన ప్రాజెక్టుల వద్ద రేవంత్ ఫొటోలు దిగుతున్నాడంటూ ఒక మారీచుడు మాట్లాడుతున్నాడని సీఎం మండిపడ్డారు. ప్రతిపక్ష నేతగా ఉన్న శుక్రాచార్యుడు అసెంబ్లీకి రమ్మంటే రారని, ఫాంహౌ?అబశ్రీశ్రీసలో ఉండి మారీచుడు, సుబాహులను బావబామ్మర్దుల ముసుగులో అసెంబ్లీకి పంపించి ప్రాజెక్టులను అడ్డుకొమ్మని కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కానీ, మారీచుడు మాయలేడి రూపంలో వస్తే రాముడి బాణంతో ఏం జరిగిందో అందరికీ తెలుసునన్నారు. శుక్రాచార్యుడు, మారీచ, సుబాహులను కట్టిపడేసే శక్తి పాలమూరు బిడ్డకు ఉందన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు, 3.16 కోట్ల మందికి 6 కిలోల ఉచిత సన్నబియ్యం, 65 లక్షల మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు, 52 లక్షల మంది కుటుంబాలకు ఉచిత విద్యుత్, రెండేళ్లలో రూ.27 వేల కోట్ల ఖర్చుతో ఉచిత ప్రయాణం, మహిళలకు వెయ్యి ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు పెట్టామని తెలిపారు. అయినా.. రెండేళ్లు కూడా కాకముందే దిగిపో దిగిపో అంటున్నారని మండిపడ్డారు. “దిగిపోవడానికి మీ అయ్య జాగీరు కాదు. నాలుగున్నర కోట్లమంది ప్రజ లు ఆశీర్వదిస్తే కుర్చీలో కూర్చున్నాం. పదేళ్లలో ఏం చేయాలో మాకు తెలుసు. మా మంచితనాన్ని చేతగానితనంగా భావించొద్దు” అని సీఎం హెచ్చరించారు.

ప్రాజెక్టులపై చర్చ పెడితే పారిపోయారు..

పదేళ్లలో పాలమూరుకు ఏదో చేశామని పదే పదే చెప్పుకొంటున్న బీఆర్ఎస్ నేతలు.. తాను వచ్చాక ప నులు ఆపానంటూ ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఒక్క ప్రాజెక్టయినా పూర్తిచేశారా? అని ప్రశ్నించారు. వారి హయాంలో అనుమతులు వచ్చిన ప్రాజెక్టులెన్నో, పూర్తిచేసిన ప్రాజెక్టులెన్నో చెప్పాలన్నారు. పాలమూరు–రంగారెడ్డికి రూ.25 వేల కోట్లు ఖర్చు చేసి కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చారు తప్ప.. ఉదండాపూర్ నిర్వాసితులకు ఇవ్వలేదన్నారు. పాలమూరుకు చెందిన మాజీ మంత్రులు పొంకనాలు కొడుతున్నారని, మరి పదేళ్లలో ఏ ప్రాజెక్టునూ ఎందుకు పూర్తిచేయలేదని నిలదీశారు. అనుమతి లేకుండా ఫాంహౌస్‌కు వెళ్లే ధైర్యం కూడా లేనోళ్లు.. తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు చెత్త ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో దొరలు, భూస్వాముల వద్ద ఉన్న భూములను పేదలకు పంచినట్లుగా.. ప్రస్తుతం పేదలకు పంచేందుకు భూములు లేవని అన్నారు. ఇప్పుడు పంచగలిగిందల్లా విద్యనేనని ఆయన పేర్కొన్నారు.

పాలమూరు అభివృద్ధిని చూపిస్తాను..

తాను ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌ను ప్రాధాన్యంగా తీసుకొని పనిచేస్తున్నానని సీఎం రేవంత్ అన్నా రు. భవిష్యత్తులో పాలమూరు అభివృద్ధిని రోల్ మోడల్‌గా చూపిస్తానని ప్రకటించారు. మెడికల్, ఇంజనీరింగ్, లా కాలేజీలను ఇప్పటికే స్థాపించామని, ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌కు శంకుస్థాపన చేశామని చెప్పారు. కేంద్రం, ఎంపీ డీకే అరుణ సహకారంతో రాష్ట్రానికి రాబోయే ఐఐఎంను పాలమూ రు జిల్లాలోనే ఏర్పాటు చేయిస్తానన్నారు. తనది ఇచ్చిపుచ్చుకునే ధోరణి అని, అభివృద్ధి విషయంలో బేషజాలకు వెళ్లనని స్పష్టం చేశారు. మోదీని ప్రధానిగా గౌరవిస్తామని, నిధులు తెచ్చుకుంటామని, ఎన్నికలు వచ్చినప్పుడు కొట్లాడతామని అన్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడాపోటీలకు సంబంధించిన కప్‌ను రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేసిన బ్రోచర్‌ను వి డుదల చేశారు. అంతకుముందు జడ్చర్ల మండ లం చిట్టబోయినపల్లి రూ.200 కోట్లతో నిర్మించనున్న ట్రిపుల్ ఐటీ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమిపూజ, శంకుస్థాపన చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు దామోదర రాజనరసింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎంపీలు డీకే అరుణ, డాక్టర్ మల్లురవితోపాటు అనిరుధ్‌రెడ్డి, యెన్నం శ్రీనివా?అబశ్రీశ్రీసరెడ్డి తదితర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.
ట

# పుర పోరుకు పార్టీలన్నీ సై

హైదరాబాద్, జనవరి 17): మునిసిపల్ ఎన్నికలకు త్వరలో తెరలేవనున్న నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ పోరుకు సన్నద్ధమవుతున్నాయి. కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో పాగా వేసేందుకు తమదైన వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. మెజారిటీ స్థానాల్లో గెలిచి పైచేయి సాధించాలని అధికార, విపక్షాలు పట్టుదలగా ఉన్నాయి. ఇప్పటికే పల్లెలపై పట్టు సాధించిన అధికార కాంగ్రెస్.. పట్టణాల్లోనూ గెలిచి తన సత్తా చాటాలనుకుంటోంది. ఇటు ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, అది తమకు కలిసివస్తుందన్న భావనలో విపక్ష బీఆర్ఎస్ ఉంది. ఇక పట్టణ ప్రాంతాల్లో ఓటర్లే తమకు ప్రధాన బలమని, కచ్చితంగా పురపోరులో తమ సత్తా చూపిస్తామని కమలనాథులు అంటున్నారు. మొత్తంగా పట్టణ ప్రాంత ఓటర్లను తమ వైపునకు తిప్పుకొనేందుకు ప్రధాన పార్టీలన్నీ కుస్తీలు పడుతున్నాయి. అయితే కార్పొరేషన్లు, మునిసిపాలిటీలను హస్తగతం చేసుకునేందుకు అధికార పార్టీ బహుముఖ వ్యూహంతో బరిలోకి దిగింది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి శరవేగంగా జిల్లాల పర్యటన పెట్టుకున్నారు. వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో 60 శాతానికి పైగా స్థానాలను గెలుచుకున్న నేపథ్యంలో.. అదే ఊపుతో పట్టణాల్లోనూ పాగా వేయాలని భావిస్తున్నారు. పల్లెపోరు సమయంలో సమీపంలోని పట్టణ ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహించి, పరోక్షంగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన సీఎం.. ఇప్పుడు కూడా అదే పద్ధతిలో ముందుకెళ్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈసారి పల్లె ప్రాంతాల్లో బహిరంగ సభలు ఏర్పాటుచేసి, పరోక్షంగా మునిసిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు సమాచారం. మెజారిటీ మునిసిపాలిటీలు, కార్పొరేషన్లను గెలుచుకోవడం ద్వారా తమ ప్రభుత్వంపై రాష్ట్రంలో అన్నిచోట్లా సానుకూలత ఉం దన్న అభిప్రాయాన్ని కల్పించాలన్న పట్టుదలతో కాంగ్రెస్ పార్టీ ఉంది. దీంతో ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఫిబ్రవరి మొదటివారం నుంచి సీఎం ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్నారు. గెలుపు బాధ్యతలను మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల భుజాలపై పెట్టి, ముందుండి నడిపించనున్నారు. ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్న అ?ధికార పార్టీ.. విపక్షాల కంటే చాలా ముందుంది.



ప్రభుత్వ వ్యతిరేకతపై బీఆర్ఎస్ ఆశలు..

అధికార కాంగ్రె?అబశ్రీశ్రీసపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత నెలకొందని, అందుకు ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలే నిదర్శమని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. పంచాయతీల్లో తాము 27 శాతం గెలుచుకున్నామని, అదే ఊపుతో పురపోరులో ఇంకా ఎక్కువ స్థానాలు గెలుచుకుంటామని చెబుతున్నారు. మునిసిపాలిటీలకు గత రెండేళ్లుగా ఎటువంటి నిధులు రావడం లేదని, అభివృద్ధి జరగడం లేదని ఆరోపిస్తున్నారు. అలాగే తమ ప్రభుత్వ హయాంలో మునిసిపాలిటీలకు ఎన్ని నిధులు ఇచ్చాం, అభివృద్ధి ఎలా జరిగింది? అన్న అంశాలను ప్రజలకు వివరిస్తూ వారిని తమవైపు తిప్పుకోవాలని గులాబీ పార్టీ వ్యూ హాలు రచిస్తోంది. ఎక్కడికక్కడ స్థానిక అంశాలను లేవనెత్తుతూ అధికార పార్టీని ఇరుకున పెట్టాలనే వ్యూహంతో ఉంది. ఎలాగైనా మెజారిటీ స్థానాలను దక్కించుకుని హస్తం పార్టీకి షాకివ్వాలని పట్టుదలతో ఉంది. మునిసిపల్ ఎన్నికల్లో గెలవడం ద్వారా జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఎదురైన చేదు అనుభవం నుంచి బయటపడాలని భావిస్తోంది.

వ్యూహాత్మక కార్యాచరణతో బీజేపీ..

మునిసిపల్ ఎన్నికలకు బీజేపీ వ్యూహాత్మక కార్యాచరణతో సన్నద్ధమవుతోంది. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లో తమకు ఆదరణ బాగా ఉందని భావిస్తున్న కమలనాథులు.. ఈ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు గెలుచుకునే దిశగా అంతర్గత కసరత్తు చేపట్టారు. ఇటీవలి పంచాయతీ ఎన్నికల్లో సాధించిన విజయాన్ని తొలిమెట్టుగా గుర్తించిన పార్టీ నాయకత్వం.. పురపోరును వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు రెండో మెట్టుగా పరిగణిస్తోంది. ఇందుకు అనుగుణంగా మునిసిపాలిటీలు, కార్పొరేషన్‌లకు ఇన్‌చార్జులను నియమించింది. కాంగ్రెస్ సర్కారు అవినీతికి, కమీషన్లకు, నేర రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపిస్తున్న కమలనాథులు ఈ అంశాలపై విస్తృత ప్రచారం చేయాలని భావిస్తున్నారు. బీజేపీ గెలిస్తేనే మునిసిపాలిటీల అభివృద్ధి సాధ్యమన్న విషయాన్ని క్షేత్రస్థాయికి తీసుకువెళ్లే దిశగా కార్యాచరణకు సిద్ధమవుతున్నారు. పంచాయతీలు, మునిసిపాలిటీల్లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్రం అందిస్తున్న నిధులతోనేనని, ఇప్పుడు బీజేపీని గెలిపిస్తే కేంద్రం నుంచి మరిన్ని నిధులు మంజూరవుతాయని, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ప్రజలకు చెప్పనున్నారు.

## వలసలే బెంగాల్‌కు

# పెద్ద సమస్య

ఎక్స్‌ప్రెస్ రైళ్లకు జెండా ఊపి మోదీ ప్రారంభించారు. రూ.3వేల కోట్లకు పైగా విలువైన రైలు, రోడ్డు ప్రాజెక్టులను ఇక్కడినుంచి ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మోదీ మాట్లాడుతూ.. మాతా కాళీ పవిత్ర భూమి నుంచి మాతా కామఖ్య పుణ్య ప్రాంతం వరకు వందేభారత్ స్లీపర్ రైలును ప్రారంభించడం సంతోషంగా ఉన్నదన్నారు. అనంతరం వందేభారత్ స్లీపర్ రైలులో ప్రయాణించి కొందరు ప్రయాణికులతో ఆయన మాట్లాడారు. ఈ సర్వీసులను త్వరలోనే దేశమంతా విస్తరిస్తామన్న ఆయన, ప్రస్తుతం 150 వందేభారత్ రైళ్లు పట్టాలపై ఉన్నాయన్నారు. అమృత్ భారత్ ఎక్స్‌ప్రె?అబశ్రీశ్రీసలు ఉత్తర బెంగాల్‌ను పశ్చిమ, దక్షిణ భారతాలతో కలుపుతాయని తెలిపారు. అనంతరం.. బెంగాలీ యువత, విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ నిపుణులు బెంగళూరుకు సులువుగా చేరుకునేందుకు వీలుగా ప్రత్యేకంగా రూపొందించిన రెండు కొత్త రైలు సర్వీసులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లు కొత్త తరం రైలు సర్వీసులు. అందుబాటు ధరల్లో, ఆధునిక సౌకర్యాలతో అంతర్రాష్ట్ర మార్గాల్లో ప్రయాణించేందుకు వీలుగా తయారుచేశారు. స్లీపర్ క్లాసులో 200 కిలోమీటర్లు, సెకండ్ క్లాసులో యాభై కిలోమీటర్ల వరకు కనిష్ఠ చార్జీతో ప్రయాణించవచ్చు. ఈ దూరాలకు స్లీపర్‌లో రూ.149, సెకండర్ క్లాసులో రూ.36ను వసూలు చేస్తారు. ఈ సర్వీసుల్లో ఆర్ఏసీని అనుమతించరు. స్లీపర్‌లో మహిళలు, దివ్యాంగులు, వృద్ధులకు మాత్రమే రిజర్వేషన్ కోటా ఉంటుంది.



అండగా ఉంటాం : మోదీ

బంగ్లాదేశ్‌లో మతదాడులకు గురయి, బెంగాల్‌లోకి వలస వచ్చిన మథువాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ‘సర్’ వల్ల ఇబ్బందులు రాకుండా చూస్తామని మోదీ హామీ ఇచ్చారు. అక్రమ వలసల తాకిడివల్ల స్థానిక భాషలు, సంస్కృతులు, ఆహార్యం..అన్నీ మారిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆ పాపం సీఎం మమతా బెనర్జీదేనని ఆయన మండిపడ్డారు. తృణమూల్ నేతలు, చొరబాటుదారుల మధ్య కుమ్మక్కును బద్దలుకొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ముంబై మునిసిపల్ ఎన్నికల ఫలితాలను ప్రస్తావిస్తూ.. అలాంటి ఫలితమే బీజేపీకి బెంగాల్‌లో లభించనున్నదని మోదీ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ అభివృద్ధి నమూనా పట్ల జన్ జీ తరం సుముఖంగా ఉన్నదన్నారు.

## రానున్న 5 రోజులు వర్షాలు

ంవ రానున్న 5 రోజులు వర్షాలు
వర్షాల ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ(ంవశ్రీఖఅస్త్రఖఆఖ) జిల్లాలతో పాటు హైదరాబాద్ నగర పరిసర ప్రాంతాల్లో మబ్బుల వాతావరణం కొనసాగుతుందని అంచనా వేసింది. కొన్ని చోట్ల ఉదయం పొగమంచు ఏర్పడే అవకాశం ఉండటంతో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

రైతులు పంటలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పండ్ల తోటలు, కూరగాయల పంటలకు వర్షం వల్ల నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. వర్షాలు కురిసే సమయంలో(ంవశ్రీఖఅస్త్రఖఆఖ) తెరవెనుక నీరు నిల్వ కాకుండా చూసుకోవాలని, తక్కువ ప్రాంతాల్లో నీటి నిల్వ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

పెరిగిన చలి తీవ్రతౌ ఫిబ్రవరి మొదటి వారంలో ఎండల హెచ్చరిక
అదేవిధంగా, వాతావరణంలో అకస్మాత్తు మార్పుల కారణంగా జ్వరం, దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశముందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు తగిన రక్షణ చర్యలు పాటించాలని సూచించారు. ఫిబ్రవరి నెల ప్రారంభంలో ఎండలు పెరిగే సూచనలు ఉన్న నేపథ్యంలో, వర్షాల అనంతరం ఉష్ణోగ్రతల్లో వేగంగా మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని, ప్రజలు ఆరోగ్యపరంగా అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.

## ఎన్‌కౌంటర్‌లో నలుగురు

# మావోయిస్టుల మృతి

చర్ల, జనవరి 17
: ఛత్తీ?అబశ్రీశ్రీసగఢ్‌లోని బీజాపూర్ అడవుల్లో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. శనివారం ఉదయం నక్సల్స్–భద్రతా దళాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనా స్థలం నుంచి రెండు ఏకే 47 తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. బీజాపూర్ జిల్లా వాయవ్య అడవుల్లో దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు పాపారావు, ఆయన బృందం సభ్యులున్నట్టు అందిన సమాచారంతో డీఆర్‌జీ బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఇదే క్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఓ మహిళా మావోయిస్టు సహా నలుగురు నక్సల్స్ మృతి చెందారు. మృతుల్లో నేషనల్ పార్కుఏరియా కమిటీ డీవీసీఎం సభ్యుడు దిలీప్ ఉన్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇక మావోయిస్టు పార్టీ మోస్ట్ వాంటెడ్ నాయకుడు పాపారావు ఎన్‌కౌంటర్ నుంచి తప్పించుకున్నట్టు సమాచారం. కాగా, కొద్దిరోజుల క్రితం జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాపారావు భార్య ఊర్మిళ (పామేడు ఏరియా కమిటీ కార్యదర్శి) మృతి చెందారు.

## నల్లమల సాగర్‌పై కేంద్రానికి

# తెలంగాణ షాక్

కేంద్ర జలశక్తి శాఖకు రాసిన లేఖలో తెలంగాణ ప్రభుత్వం తన అసహనాన్ని వ్యక్తం చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న అక్రమ ప్రాజెక్టుల విషయంలో తెలంగాణ ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, కేంద్రం సరైన రీతిలో స్పందించడం లేదని ఆక్షేపించింది. నల్లమల సాగర్ వంటి ప్రాజెక్టుల వల్ల కృష్ణా నదీ జలాల పంపిణీలో తమకు దక్కాల్సిన వాటాకు గండి పడుతుందని తెలంగాణ వాదిస్తోంది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా చర్చలు జరపడంలో అర్థం లేదని, అందుకే కేంద్రం తన వైఖరిని మార్చుకోకపోతే తమ అధికారులు ఢిల్లీ భేటీకి వెళ్లరని ప్రభుత్వం స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసింది.

ఈ వివాదం తెలుగు రాష్ట్రాల మధ్య జల జగడాన్ని మరింత తీవ్రతరం చేసేలా కనిపిస్తోంది. ఒకవైపు ఏపీ తన అవసరాల కోసం ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుండగా, తెలంగాణ తన హక్కుల రక్షణ కోసం పోరాడుతోంది. కేంద్రం ఈ విషయంలో జోక్యం చేసుకుని, రెండు రాష్ట్రాల మధ్య సమన్వయం కుదిర్చకపోతే రానున్న రోజుల్లో ప్రాజెక్టుల నిర్మాణం మరియు నీటి కేటాయింపులపై మరింత ప్రతిష్టంభన ఏర్పడే అవకాశం ఉంది. జనవరి 30 భేటీకి ముందే కేంద్రం ఏ విధమైన నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు ఇరు రాష్ట్రాల్లో ఆసక్తికరంగా మారింది.

## ఆశా కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత

**మహబూబ్‌నగర్, జనవరి 17**
మహబూబ్‌నగర్ నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో ఆశా కార్యకర్తల కోసం నూతనంగా నిర్మించనున్న విశ్రాంతి షెడ్ పనులకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ షెడ్ నిర్మాణానికి రూ.20 లక్షల ముడా నిధులను వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల నుంచి రోగులను ఆసుపత్రికి తీసుకువచ్చే ఆశా కార్యకర్తలు ఎంతో శ్రమతో పనిచేస్తున్నారని, వారు ఆసుపత్రి వద్ద విశ్రాంతి తీసుకునేందుకు కనీస వసతులు కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్మాణాన్ని చేపట్టామని అన్నారు. ప్రజారోగ్య వ్యవస్థలో ఆశా కార్యకర్తల పాత్ర కీలకమని, వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఆరోగ్య సేవలను ప్రజల వద్దకు చేరవేస్తూ, మాతా, శిశు ఆరోగ్యం, వ్యాధుల నివారణ వంటి అంశాల్లో అహర్నిశలు సేవలందిస్తున్నారని ఆయన ప్రశంసించారు. వారి సేవలకు తగిన గౌరవం, మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రాగిణి, హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సిజే బెనహార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగియాలంటే రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి

## పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 16 అక్షరం న్యూస్;**
ఏదైనా పనిమీద వాహనదారుడు ఇంటి నుంచి బయటికి వెళ్లి సురక్షితంగా ప్రాణంతో గమ్య స్థానానికి చేరుకోవడం లేదా తిరిగి ఇంటికి చేరుకోవాలి అనేది ముఖ్య ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ాాతీతీఅజవౌ.. ాశ్రీఅజవ కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వుల మేరకు, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి పురపాలక సంఘంలోని ఉద్యోగులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనేనని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కార్లు మరియు ఇతర నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలి అని సూచించారు. ఇవి చిన్న నియమాలుగా కనిపించినప్పటికీ, ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే కీలక భద్రతా చర్యలని డీసీపీ వివరించారు. అధిక వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర అలవాట్లను పూర్తిగా నివారించాలని కోరారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సిగ్నల్స్ పాటిస్తూ వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. Arrive Alive కార్యక్రమం



యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమేనని, ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగులు ముందుగా రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని డీసీపీ పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ, జి. కృష్ణ, మునిసిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, సీఐ, కె. ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సీఐ, బి. అనిల్ కుమార్, పెద్దపల్లి టౌన్ ఎస్ ఐ , జె. లక్ష్మణ్ రావు లు పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతర నిర్వహణపై తహసిల్దార్ సమీక్ష సమావేశం

**ఓదెల/పెద్దపల్లి జనవరి 17(అక్షరం న్యూస్)**
మండలంలో వివిధ గ్రామాలలో జరగబోయేసమ్మక్క జాతర ఏర్పాట్ల కోసం తహసీల్దార్ కార్యాలయంలో శనివారం. వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూమండలం లోని కొలనూరు. గ్రామం లో ఈ నెల 28 నుండి 30 వరకు జరుగ నున్న సమ్మక్క -సారాలమ్మ జాతర ఉత్సవాల ఏర్పాట్ల పై అధికారుల. అలర్ట్ గా ఉండాలని సమావేశంలో దేవాదయ శాఖ, జాతర కమిటీ ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అన్నారు జాతర భక్తులకు తగు సూచనలు చేశారు. జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యార్థం కోసం త్రాగునీరు పరిశుభ్రత రహదారి వ్యక్తిగత మరుగుదొడ్లు పార్కింగ్ నిరంతర విద్యుత్ సౌకర్యం వైద్య బృందం పోలీస్ భద్రత తో పాటు ఇతర సౌకర్యాలపై సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు భక్తులకు ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు కలగవద్దని భక్తులు వచ్చిపోయే రహదారులను ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛన్య సంఘటనలు కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో జాతర కొనసాగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సమావేశంలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో అనిల్ రెడ్డి, ఓదెల మల్లికార్జున స్వామి ఈవో సదయ్య, పోత్కా పల్లి ఎస్సై దీకొండ రమేష్, కొలనురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ సంజనేష్ విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ రాజన్న, కొలనూరు శ్రీనివాస్, హరిపురం జిపి కార్యదర్శి భాస్కర్, మడక జిపి కార్యదర్శి జ్యోతి లతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



# విమర్శించే వారికి కనిపించే అభివృద్ధి సమాధానం చెబుతుంది





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
విమర్శలకు అభివృద్ధితోనే సమాదానం చెప్తామని రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. శనివారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా ఎయిట్ ఇంక్ లైన్ కాలనీ లో రూ 30.00 లక్షలతో డైలీ మార్కెట్ అభివృద్ధి పనులు , గోదావరి ఖని చౌరస్తా లో రూ 50.00 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన వీధుల పేర్ల సూచిక బోర్డులు ప్రారంభించారు. అనంతరం రామగుండంలో రూ 20.00 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంఖు స్థాపన చేశారు. ఈ సంధర్భంగా రామగుండం మజీద్ కార్నర్ వద్ద నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ అక్కడ గడిపిన రోజులు , తన బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. హైదరాబాద్ లో ఉన్నప్పటికీ స్థానికులతో సంబంధాలు కొనసాగిస్తూ రాజకీయాలకు అతీతంగా సహాయం చేశానని అన్నారు. నాటి పాలకుల నిర్లక్ష్యానికి గురై ప్రాభవం కోల్పోతున్న ఈ ప్రాంతానికి పునర్ వైభవం తీసుకురావాలనే సంకల్పంతో పట్టు వదలకుండా పోరాటం చేసి ఎం ఎల్ ఎ గా ఎన్నికయ్యాయని అన్నారు. తనపై విశ్వాసంతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతగా ఎం ఎల్ ఎ గా ఎన్నికైన నాటి నుండి రోజుకు 18 గంటలు పని చేస్తూ నగరాభివృద్ధి కి కృషి చేస్తున్నానని అన్నారు. . రామగుండం పట్టణం నుండి నలువైపులా లింగాపూర్ , అంతర్గాశీ , కుందనపల్లి , గోదావరి ఖని వైపు ప్రదాన రహదారులన్నీ వెడల్పు చేసి ఒక ముఖ్య కేంద్రంగా రూపు దిద్దుతున్నామని అన్నారు. ఉత్తర తెలంగాణలో పెద్ద నగరాలైన వరంగల్ , కరీం నగర్ వంటి పట్టణాలకు ధీటుగా రామగుండం నగరాన్ని తీర్చి దిద్దాలన్నదే తన ధ్యేయమని అన్నారు. రామగుండం నగరాన్ని విద్య , వైద్య , పారిశ్రామిక , పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి , జిల్లా మంత్రివర్యుల సహకారంతో వేలాది కోట్ల రూపాయల విలువైన నిధులు , ప్రాజెక్ట్ లు మంజూరవుతున్నాయని అన్నారు. సింగరేణి , ఎన్ టి పి సి , ఆర్ ఎఫ్ సి ఎల్ తదితర పరిశ్రమల సి ఎస్ ఆర్ నిధులతో స్థానికంగా పలు అభివృద్ధి పనులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సుమారు 16 వేల కోట్ల అంచనా వ్యయంతో విద్యుత్ ప్రాజెక్ట్ లు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. తద్వారా రామగుండం నగరంలో ఉపాధి , ఉద్యోగావకాశాలు పెరుగుతాయని అన్నారు. సుమారు 150 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మిస్తున్నామని అన్నారు. గుండె పోటు వస్తే హైదరాబాద్ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లవల్సిన అవసరం లేకుండా క్యాత్ లాబ్ సదుపాయం రామగుండం లోనే అందుబాటులోకి తీసుకువస్తున్నామని అన్నారు. రూ 230 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రామగుండం నగరంలో సాంకేతిక కళాశాలల తో పాటు ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు కూడా ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. ఈ రెండేళ్ల స్వల్ప కాలంలోనే నగరంలో ఇంత మార్పు పస్ఫుటంగా కనిపిస్తుంటే విమర్శలు చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ ఎస్ . ఇ . గురువీర , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి వి రామన్ , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ తో పాటు నాయకులు మనాలి రాజ్ ఠాకూర్ , మహంకాళి స్వామి తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతకు ఆరోగ్యమే బలం

## జాతీయ రహదారి భద్రతా మాసోత్సవంలో ఆల్ట్రాటెక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

పెద్దపల్లి రూరల్ జనవరి 17 అక్షరం న్యూస్

37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకుని బసంత్‌నగర్‌లోని ఆల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కార్మికులు,లారీ డ్రైవర్ల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో ఆల్ట్రాటెక్ ట్రక్ యార్డ్ లారీ ట్రాన్స్‌పోర్ట్ ప్రాంగణంలో ఈ శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ఆల్ట్రాటెక్ లాజిస్టిక్ జనరల్ మేనేజర్ మధుకర్ సంగా ప్రారంభించారు. ఫార్చ్యూన్ మెడ్ కేర్ ఆసుపత్రి,శరత్ మాక్స్ విజన్ కరీంనగర్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో కార్మికులు, డ్రైవర్లకు గుండె వ్యాధుల నిర్ధారణతో పాటు కంటి పరీక్షలు చేపట్టారు. శిబిరానికి హాజరైన వారికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఈసీజీ, 2డి ఎకో,సమగ్ర కంటి పరీక్షలు చేశారు. చికిత్స అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ,రోడ్డు భద్రతకు వాహనాల పరిస్థితి ఎంత ముఖ్యమో డ్రైవర్ ఆరోగ్యం కూడా అంతే కీలకమని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న డ్రైవర్ మాత్రమే సురక్షితంగా వాహనం నడిపి ప్రమాదాలను నివారించగలడని, గుండె,కంటి సమస్యలు ఉన్నప్పుడు వాహన నిర్వహణలో ప్రమాదాలు పెరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అందుకే జాతీయ రహదారి భద్రతా మాసోత్సవంలో భాగంగా ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ లాజిస్టిక్స్ సయ్యద్ మునీర్ జానీ, శాంతనో జాంబరే, ఆసుపత్రి సీఈవో శంకరప్రసాద్ రెడ్డి,క్యాంప్ ఇన్‌చార్జ్ గజవెల్లి గణేష్, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు. కార్మికులు,లారీ డ్రైవర్ల ఆరోగ్య సంరక్షణతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని వారు పేర్కొన్నారు



# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

### -సీఐ ప్రవీణ్ కుమార్



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 16 అక్షరం న్యూస్**
సైబర్ క్రైమ్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీఐ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. అనుమాన స్పద లింక్ లు ,తెలియని నెంబర్ల నుంచి వచ్చే ఆఫర్లు, బహుమతులు మెసేజిల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అలాగే సైబర్ నేరాల నుంచి రక్షణ పొందాలంటే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని, ఏవైనా అనుమాన స్పద ఘటనలు ఎదురైతే డయల్ 100, లేదా సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు సమాచారం ఇవ్వాలని సీఐ ప్రవీణ్ కుమార్ ప్రజలను కోరారు.


# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

### - ఎస్సై వెంకటేష్




**కాల్వ శ్రీరాంపూర్/జనవరి 17/ అక్షరం న్యూస్:**
పోగొట్టుకున్న సెల్ ఫోన్ ని సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ వెంకటేష్ బాధితునికి అప్పగించారు మండల కేంద్రానికి చెందిన చెప్యాల సదయ్య అనే వ్యక్తి ఫోన్ పోగొట్టు కోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్ ని గుర్తించి శనివారం మండలంలోని పోలీస్ స్టేషన్లో బాధితునికి ఫోన్ ని అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నా,దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశం ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని అన్నారు. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్,అనుమానిత వస్తువులు, లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలన్నారు


# నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు శిక్షణ కార్యక్రమం



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 17 అక్షరం న్యూస్;**
నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు గ్రామ పాలనపై పూర్తి అవగాహన కల్పించేందుకు జిల్లా కేంద్రంలోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి సర్పంచ్‌ల పాత్ర కీలకమని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించేలా ఈ శిక్షణ ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని రెండు విడతలుగా నిర్వహించనున్నట్లు డీపీఓ వీరబుచ్చయ్య వివరించారు. తొలి విడత శిక్షణ జనవరి 19 నుంచి 23 వరకు, రెండో విడత ఫిబ్రవరి 4 నుంచి 8 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. శిక్షణలో గ్రామపంచాయతీ పాలన విధానాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ఆర్థిక నిర్వహణ, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలతో సమన్వయం వంటి అంశాలపై సర్పంచ్‌లకు విస్తృత అవగాహన కల్పిస్తామని చెప్పారు.
నూతన సర్పంచ్‌లు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని గ్రామాభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన సూచించారు. శిక్షణకు హాజరు కావడం తప్పనిసరి కాగా, నిర్ణీత తేదీల్లో అందరూ పాల్గొనాలని జిల్లా పంచాయతీ అధికారి కోరారు.

# గురుకులాల్లో 5 వ తరగతిలో 6 నుండి 9వ తరగతిలో ఖాళీల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-17(అక్షరం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ గురుకుల, గిరిజన గురుకుల, బి.సి గురుకుల మరియు జనరల్ గురుకుల విద్యాలయలో(ఎస్సి,ఎస్టీ,బీసీ జనరల్) 2026-27 విద్యా సంవత్సరం లో 5వ తరగతి 6 నుండి 9వ తరగతి ఖాళీల ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఉదయకుమార్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..
ఈ విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ నెల చివరి తేది 21-01-2026లి వరకు ఆన్ లైన్ లో సంబంధిత వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకొనవచ్చును అని తెలిపారు. పరీక్ష తేది ఫిబ్రవరి 22 ఉంటుంది అని ఒక ఫోన్ నెంబర్ తో ఒక దరఖాస్తు మాత్రమే చేసుకోవచ్చునని ఇతర సమాచారం కొరకు హెల్ప్ లైన్ నెంబర్



# ఫార్మసీలో డాక్టరేట్ అందుకున్న సబ్బితం గ్రామస్థుడు.

**పెద్దపల్లి టౌన్ జనవరి 17 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి చెందిన పులిపాక శంకరయ్య ఫార్మసీ విభాగంలో డాక్టరేట్ అందుకున్నారు. పంజాబ్ లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ నుండి డాక్టర్ ఆశిష్ సుత్తి, డాక్టర్ ఎం.రవికుమార్ పర్య వేక్షణలో అయన సమర్పించిన పరిశోధనాత్మక గ్రంథం డెవలప్మెంట్, ఆప్టిమైజేషన్, క్యారెక్టరైజేషన్ ఆఫ్ నానో ఫార్ములేషన్స్ ఆఫ్ ఆల్పీనియా మ్యూటికా అండ్ ట్రేడ్స్కాంటియా స్పాథేసియా యాంటీ-డయాబెటిక్ యాక్టివిటీకి గానూ పురస్కారం లభించింది. యూనివర్సిటీ 12 వ స్నాతకోత్సవంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అశోక్ కుమార్ మిట్టల్ చేతుల మీదుగా శంకరయ్య డాక్టరేట్ అందుకున్నారు. పేద కుటుంబానికి చెందిన పులిపాక మధునమ్మ-నర్సయ్య దంపతుల కుమారుడైన శంకరయ్య పదవ తరగతి వరకు పెద్దపల్లి ఇండియన్ మిషన్ సెకండరీ పాఠశాల, ఇంటర్మీడియట్ పెద్దపల్లి ప్రభుత్వ కళాశాలలో, తర్వాత హైదరాబాదులోని సుల్తాన్ ఉల్ ఉలూమ్ కళాశాలాలో బిఫార్మసీ, వరంగల్ లోని వాగ్దేవి ఫార్మసీ కాలేజీలో ఎంఫార్మసీ పూర్తి చేశారు. ప్రస్తుతం హైదరాబాదులోని ప్రయివేటు కళాశాలలో అధ్యాపకుడిగా పని చేస్తున్నా రు. శంకరయ్యకు డాక్టరేట్ పురస్కారం లభించడం పట్ల మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు



# గృహ జ్యోతి పథకం తో పేదల కుటుంబం లో వెలుగులు

## పోతుగల్ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-17(అక్షరం న్యూస్)**

గృహజ్యోతి పథకం తో పేదల కుటుంబం లో వెలుగులు నిండాయని ముస్తాబాద్ మండలం పోతుగల్ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ దంపతులు అన్నారు.ఈ పథకం అమల్లో భాగంగా గృహజ్యోతి లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి వచ్చిన గ్రీటింగ్స్ కార్డుల ను విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పంపిణి చేశారు ఈ సందర్భంగా పెద్దిగారి యాదమ్మ మాట్లాడుతూ పోతుగల్ గ్రామంలో గృహజ్యోతి పథకం కింద సుమారు రైతుల పంపుసెట్లకు 1200, ఎనిమిది వందల ఇండ్లకు మొత్తం 2000 కుటుంబాలు లబ్ధిపొందారని తెలియజేశారు. గృహ జ్యోతి పథకం ప్రజా పాలనకు ప్రతీకగా నిలుస్తుందని. పేద, మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందించే ఈ బృహత్తర పథకాన్ని తీసుకొచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పొన్నం ప్రభాకర్ ఆది శ్రీనివాస్ డిసిసి అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసి లబ్ధిదారులకు మరియు రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించడమే మా ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ లైన్ ఇన్స్పెక్టర్



జగదీష్ ఎలక్ట్రిసిటీ లైన్మెన్ శ్రీనివాస్ , కారంగుల వెంకట్ రావు, అనిత, లాస్య, కంచం నర్సింలు, లబ్ధిదారులు గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూళ్ల ప్రవేశ పరీక్ష షెడ్యూల్ విడుదల

కాల్వ శ్రీరాంపూర్/జనవరి 17/ అక్షరం న్యూస్:

మండలంలోని మల్యాల గ్రామంలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశాలు మరియు 7వ నుండి 10వ తరగతులలో ఉన్న ఖాళీ సీట్ల భర్తీ కోసం తెలంగాణ మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష -- 2026ను నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అనుముల పోచయ్య తెలిపారు.ఈ ప్రవేశ పరీక్షకు సంబంధించిన వివరాలు నోటిఫికేషన్ విడుదల తేదీ జనవరి 17 నుండి ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ జనవరి 28 నుండి ఫిబ్రవరి 28 వరకు హాల్ టికెట్ డౌన్లోడ్ ఏప్రిల్ 9 పరీక్ష తేదీ ఏప్రిల్ 19 ఆదివారం పరీక్ష సమయాలు 6వ తరగతి ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు 7వ నుండి 10వ తరగతులు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పరీక్ష కేంద్రాలు సంబంధిత మండలాల్లోని ప్రభుత్వ తెలంగాణ మోడల్ పాఠశాలలు దరఖాస్తు ఫీజు ఓసి విద్యార్థులకు రూ.200బీసీ, ఎస్సీ, పిడబ్ల్యుడి,ఈ డబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ.125 ప్రవేశ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలు మరియు ఆన్లైన్ దరఖాస్తు కోసం అభ్యర్థులు సంబంధించిన వెబ్సైట్ను సందర్శించాలన్నారు ఈ సదావకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ గారు కోరారు



## జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

### వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే

**ఓదెల/ పెద్దపల్లి జనవరి 17(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోనికొలనూరు సమ్మక్క జాతర వాల్పోస్టర్లను ఆవిష్కణ చేసినఎమ్మెల్యే విజయ రమణారావు ఓదెల మండలం,కొలనూరు గ్రామ గుట్టలో వెలసిన సమ్మక్క సారలమ్మ జాతర పురాతనమైన ,కొలనూరు గ్రామ సమ్మక్క జాతర వాల్ పోస్టర్లను ఎపిగేడు మండలం శివపల్లి తన నివాసంలో కమిటీ సభ్యులతో కలిసి పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూఈ జాతరకు గతంలో ఎన్నడు లేని విధంగా 95 లక్షలతో తారు రోడ్డు నిర్మాణాన్ని 20 రోజు లాలో నిర్మించినట్లు తెలిపారు. ఇక్కడ జాతరకు మహారాష్ట్రతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి అధికంగా భక్తులు రానుండడంతో జాతరలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించే విధంగా అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు..



### మరుపురాని రోజు... పాలమూరు భవిష్యత్తుకు

# అద్భుతమైన ఘట్టం


**మహబూబ్నగర్, జనవరి 17**

మహబూబ్నగర్ నగరంలోని ఎంవిఎస్ డిగ్రీ కళాశాల గ్రౌండ్ వేదికగా నిర్వహించిన ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభ పాలమూరు చరిత్రలో మరుపురాని రోజుగా నిలిచిందని మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన ఆయన, తెలంగాణ సాధన వెనుక ఉన్న ఆశయాలకు అనుగుణంగా పాలమూరు జిల్లాకు ఇప్పటివరకు తగిన అభివృద్ధి ఫలాలు అందలేదన్నది వాస్తవమని ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు జిల్లా సహజ వనరులు లేని ప్రాంతమని, నదులు, అడవులు, ఖనిజ సంపద లేవని పేర్కొన్న ఆయన, భగవంతుడు ఇచ్చిన ఏకైక వరప్రసాదం సరస్వతి కటాక్షం (విద్య) మరియు కృష్ణానది నీళ్లు మాత్రమేనన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్కు తాకట్టు పెట్టి పాలమూరు రైతులకు ద్రోహం చేసిందని, ప్రాజెక్టులు కట్టకుండా మోసం చేసి విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు.తెలంగాణ ఏర్పాటుకు ముందు ఒకలా, ఏర్పడ్డాక మరోలా పాలమూరును నిర్లక్ష్యం చేసిన గత పాలకులు జిల్లాను వెనక్కి నెట్టే ప్రయత్నం చేశారని విమర్శించారు. అయితే ఈ పరిస్థితిని మార్చాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వచ్చారని స్పష్టం చేశారు. పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని వేగంగా పూర్తి చేయాలనే సంకల్పంతో సీఎం పనిచేస్తున్నారని తెలిపారు. గత పాలకులు తడి గుడ్డలతో గొంతులు కోసినట్టుగా పాలమూరును అతలపాతాళంలోకి నెట్టారని, ఈ విషయాన్ని సీఎం అసెంబ్లీ సాక్షిగా నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు వివరించారని అన్నారు. అందుకే పాలమూరు జిల్లా ఎప్పటికీ ముఖ్యమంత్రి రుణపడి ఉంటుందన్నారు. గత పదేళ్లలో పాలమూరుకు ఒక కాలేజీ లేదు, ఒక విశ్వవిద్యాలయం లేదు, పేరు చెప్పుకునే ఒక్క ఉన్నత విద్యాసంస్థ కూడా రాలేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు మేధావుల చిరకాల ఆకాంక్ష ట్రిపుల్ ఐటీ అని, ఆ కలను సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. వలసలు పోతున్న ప్రజలనే కాదు, కనుమరుగవుతున్న విద్యను కూడా పాలమూరు గడపలోకి తీసుకొచ్చిన నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ట్రిపుల్ ఐటీ కోసం అడిగిన వెంటనే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా అనుమతి ఇవ్వడమే కాకుండా, భూమిపూజకు తానే వస్తానని హామీ ఇవ్వడం పాలమూరుపై ఆయనకు ఉన్న మమకారానికి నిదర్శనమన్నారు.

ఎన్నో ఏళ్లుగా అండర్గ్రౌండ్ డ్రైనేజీ లేకపోవడం మహబూబ్నగర్కు శాపంగా మారిందని, దానికి పరిష్కారంగా రూ.603 కోట్లతో అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులు, రూ.220 కోట్లతో శాశ్వత తాగునీటి పథకం, రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, రూ.40 కోట్లతో నర్సింగ్ కళాశాల, రూ.20 కోట్లతో ఎంవిఎస్ డిగ్రీ కళాశాల నిర్మాణాలకు ఈరోజు శంకుస్థాపన చేయడం గర్వకారణమన్నారు.

ఉమ్మడి జిల్లా ఆత్మ మహబూబ్నగర్ కార్పొరేషన్ అని, ఆ ఆత్మను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదని పేర్కొన్నారు. గత పాలకులు మహబూబ్నగర్ గొప్పతనాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తే, ఇప్పుడు ముఖ్యమంత్రి ప్రపంచానికి పాలమూరు గొప్పతనాన్ని చాటాలనే దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు. హైదరాబాద్, వరంగల్ తర్వాత మహబూబ్నగర్ను మహానగరంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో వందల కోట్ల రూపాయలతో పనులు చేపడుతున్నారని తెలిపారు.

ఎంవిఎస్ డిగ్రీ కళాశాల స్థాపించి 60 ఏళ్లు, మహబూబ్నగర్ మున్సిపాలిటీగా 75 ఏళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో రూ.1400 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం నగరానికి లభించిన అరుదైన భాగ్యమని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధే లక్ష్యంగా గత రెండేళ్లుగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి జిల్లా అభివృద్ధిపై చర్చించడం చారిత్రాత్మక సందర్భంగా అభివర్ణించిన ఆయన, రాజకీయాలు కాదు అభివృద్ధియే లక్ష్యంగా ఒక కుటుంబ సభ్యుల్లా కలిసి పనిచేస్తున్నామని అన్నారు. ఇప్పటికే పాలమూరును ఎడ్యుకేషనల్ హబ్గా మార్చిన సీఎం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో మెడికల్ హబ్గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. అలాగే ఇంటర్ స్టేట్ టెర్మినల్ ఏర్పాటుకు చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలపాలని కోరారు. రైజింగ్ తెలంగాణ 2047, విజన్ పాలమూరు 2047 ముఖ్యమంత్రి మనసులో స్పష్టంగా ఉందని పేర్కొంటూ, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాను అన్ని రంగాల్లో అద్భుతంగా తీర్చిదిద్దే ఈ ప్రయాణంలో ప్రజలందరూ భాగస్వాములవ్వాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.



## మేడారం ట్రస్ట్ బోర్డు చెర్మన్, డైరెక్టర్స్ ప్రమాణ స్వీకార మహొత్సవం కార్యక్రమనికి హాజరైన గంగారం మండల కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాలతో...



**మహబూబాబాద్ జిల్లా/గంగారం/జనవరి 17(అక్షరం న్యూస్)**

రోజున ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్, డైరెక్టర్స్ ప్రమాణ స్వీకార మహొత్సవం కార్యక్రమానికి హాజరై అభినందనలు తెలిపిన గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, అధికారప్రతినిధి భూర్క యాదగిరి, మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, యూవజన సంఘం అధ్యక్షులు ముడిగా విజయ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మండలం చేరుకున్న సిఎం కప్ క్రీడల టార్చ్ రిలే



**రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్/జనవరి-17(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ మండల కేంద్రనికి సీఎం కప్ టార్చ్ రిలే చేరుకోవడం తో జిల్లా యువజన క్రీడా అధికారి రాందాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత పల్లెల నుండి ప్రపంచ స్థాయికి ఎదగడానికి సీఎం కప్ నిర్వహించడం ద్వారా క్రిడలలో యువతలోని నైపుణ్యశక్తిని వెలికితీయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు చిగురు నరేష్ మెంగని శ్రీనివాస్,,నక్కదాసరి రవి మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి,ఎంపీడీవో లచ్చాలు, స్థానిక ఎస్సై గణేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, మండల వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్, శ్రీనివాస్, రాజశేఖర్ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సౌకర్యం కోసం బోరు మోటారుకు ఎంపీ నిధులు మంజూరు



**రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్/జనవరి-17(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపీ ల్యాండ్స్ నుండి గూడెం గ్రామానికి త్రాగు నీరు సౌకర్యం బోరు కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందనీ సర్పంచ్ తాటిపల్లి శంకర్ తెలిపారు. గూడెం గ్రామ ప్రజల తరుపున వారికీ ధన్య వాదలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ భవిత నవీన్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, బీజేపీ బూత్ అధ్యక్షులు దుంపలపల్లి అజయ్ గౌడ్, మెంగని అనిల్, పెంటం నరేష్, చేపూరి శశి గౌడ్, బట్టు కుమార్, మాజీ సర్పంచ్ చిట్నినేని సరిత శ్రీనివాస్ రావు. తదితరులు పాల్గొన్నారు

### నాగర్ కర్నూల్ మున్సిపల్ వార్డుల

# రిజర్వేషన్లు ఖరారు

**నాగర్ కర్నూల్: జనవరి 17**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేయడం జరిగిందని కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు.శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమీకృతకార్యాలయ సమావేశ భవనంలో అదనపు కలెక్టర్ దేవ సహాయంతోకలిసి గుర్తింపుపొందిన రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్మాట్లాడుతూ నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ లోని24 వార్డులకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి జరిగిందని షెడ్యూల్డ్ కులాలు,షెడ్యూల్డ్ తెగలు,వెనుకబడిన,తరగతులు,జనరల్ మహిళ,జనరల్ స్థానాలకు రిజర్వేషన్ల ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని కలెక్టర్ తెలిపారు.నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులకు సంబంధించి 1వ,వార్డు బిస జనరల్,2వ వార్డు జనరల్,3వ,వార్డు ఎస్సి, 4,వార్డు జనరల్,5వ,వార్డు జనరల్,6వ, వార్డు ఎస్సీ జనరల్,7వ,వార్డు జనరల్ విమెన్,8వ.వార్డు జనరల్,9వ,వార్డు బీసీ విమెన్,10వ,వార్డు బీసీ జనరల్,11వ,వార్డు విమెన్ జనరల్,12వ, వార్డు విమెన్ జనరల్,13వ,వార్డు ఎస్సీ జనరల్,14వ, వార్డు బీసీ విమెన్,15వ, వార్డు విమెన్ జనరల్, 16వ,వార్డు జనరల్,17వ, వార్డు విమెన్ జనరల్, 18వ,వార్డు బీసీ విమెన్,19వ, వార్డు జనరల్ విమెన్,20వ,వార్డు బీసీ జనరల్,21వ,వార్డు ఎస్టీ జనరల్,22వ,వార్డు బీసీ విమెన్,23వ,వార్డు బీసీ జనరల్,24వ,వార్డు జనరల్ ఐనట్లు అధికారికంగా ధ్రువీకరించిన సమాచారాన్ని తదుపరిగా విడుదల చేయడం జరుగుతుందని,ప్రాథమిక ఆధారంగా వార్డుల వారీగా రిజర్వేషన్లను విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో మునిపల్ కమీషనర్లు,వివిధ పార్టీల ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

# లాటరీ పద్ధతి ద్వారా మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు ...





• జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 17 (అక్షరం న్యూస్)

లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలోని 5 మున్సిపాలిటీల్లో మహిళా రిజర్వేషన్‌వార్డులు ఖరారు చేసినట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఇంచార్జి కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళలకు రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ప్రతి మున్సిపాలిటీకి సంబంధించి వార్డుల వారీగా రిజర్వేషన్ స్థితిగతులను తెలుపుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సత్తుపల్లి, మధిర, ఏదులాపురం, వైరా, కల్లూరు మున్సిపాలిటీలలో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు, ఎలక్షన్ సెక్షన్ డిటి అన్సారీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గోన్నారు.



# పెండింగ్ నగర అభివృద్ధి పనులు పూర్తి చేయాలి...

• రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు

• ప్రజలను ఒప్పించి రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలి..

• ఖమ్మం 9వ డివిజన్ లో సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల.



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 17 (అక్షరం న్యూస్)

పెండింగ్ నగర అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఖమ్మం 9వ డివిజన్ రోటరీనగర్ లో 35 లక్షలతో 400 మీటర్ల మేరకు నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లిమంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి ఖమ్మం నగరాన్ని కొత్తగా చూసిన వారు చాలా మార్పు వచ్చినట్లు గమనిస్తున్నారని, పారిశుద్ధ్యం చాలా ఇంప్రూవ్ అయిందని అన్నారు. కార్పోరేషన్ పరిధిలో పెండింగ్ ఉన్న అభివృద్ధి పనులు మిగిలి ఉన్న 4 నెలల సమయంలో కార్పోరేటర్లు పూర్తి చేయించుకోవాలని మంత్రి సూచించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులను చేస్తున్నామని, మనం చేపట్టే పనులు నాలుగు కాలాల పాటు ఉపయోగపడే విధంగా నాణ్యతతో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. నగరంలో ప్రారంభించిన రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు స్థానిక కార్పొరేటర్లు బాధ్యత తీసుకోవాలని, నష్టపోతున్న పేదలకు ప్రత్యామ్నాయంగా ఇండ్లు, స్థలాలు ఇస్తామని మంత్రి తెలిపారు. టీ.డీ.ఆర్. విధానం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కూడా అమలు చేసేందుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. రోడ్డు విస్తరణ వల్ల వ్యాపారాలు పెరుగుతాయని, మన ఆస్తులకు విలువ వస్తుందని అన్నారు. సైడ్ డ్రైయిన్స్ మీద ఫుట్ పాత్ పనులు పూర్తి చేసి లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజలను ఒప్పించి రోడ్డు విస్తరణ పనులు చేయాలని అన్నారు. నగరంలో చేపట్టిన రోప్ వే, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అన్నారు. లకారం నిర్వహణలో లోపాలు ఉన్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని వీటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 35 లక్షల రూపాయల వ్యయంతో సిసి డ్రైయిన్ నిర్మాణ పనులు చేపట్టామని, వీటితో పాటు అవసరమైన పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. 9వ డివిజన్ లో విద్యుత్ స్తంభాల తరలింపు కోసం ఎన్.పి.డి.సి.ఎల్. కు చెల్లింపులు పూర్తి చేసామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మునిసిపల్ ఇంజనీర్లు, ఎన్పిడిసిఎల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు అన్నదానం



జగిత్యాల/ మెట్‌పల్లి / జనవరి17/ అక్షరం న్యూస్ –:

తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్భంగా జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి జోరిగే రజిత తన పార్టీ శ్రేణులతో కలిసి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది నిరుపేదలకు భోజనం అందజేశారు.ఈ సందర్భంగా జోరిగే రజిత మాట్లాడుతూ,నిరుపేదల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేస్తున్న తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవ కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మండల అధ్యక్షులు సుంకెట మౌనిక, మహిళా పట్టణ అధ్యక్షులు క్యాతం లావణ్య, జోరిగే శ్రీనివాస్, సురేష్, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి పుల్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మనందరి బాధ్యత

• సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్), జనవరి 17:

రోడ్డు భద్రత మనందరి బాధ్యతగా గుర్తించి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించేనప్పుడే రోడ్డు భద్రత సాధ్యమవుతుందని రఘునాథపల్లి సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఏరైవ్.. ఏలైవ్ణ లో భాగంగా నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి సిఐ శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు. మద్యం సేవించి వాహనాలు నడుపకూడదని, కారులో సీటు బెల్టు, ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. నిబంధనల పట్ల నిర్లక్ష్యం వహిస్తే అది ప్రాణాల మీదికి వస్తుందని హెచ్చరిం చారు. కార్యక్రమంలో తహసీల్దార్ పణికిశోర్, ఎంపిడివో శ్రీనివాసులు, ఎంఇవో రఘునందన్ రెడ్డి. ఎంపివో వెంకటేశ్వర్లు. పం చాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



## అన్నారుగూడెంలో బ్యాంకు ఇన్సూరెన్స్ లు, లావాదేవీలపై ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు..

• హాజరైన మేనేజర్ వీరన్న, మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, సర్పంచ్ ప్రభాకర్, ఉప సర్పంచ్ కేవీ..




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 17 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో బ్యాంకు ఇన్సూరెన్స్ లు, లావాదేవీలపై ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు శనివారం గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీబీ మేనేజర్ వీరన్న, మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ) హాజరయ్యారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బ్యాంకు ఇన్సూరెన్స్ పాలసీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన, రూపే కార్డుల గురించి క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ ఇన్సూరెన్స్ లు చేరటం ద్వారా ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబ సభ్యులకి ప్రమాద బీమా 10 లక్షల పైన వర్తిస్తుందని సూచించారు. అనంతరం నాయకులు కొద్దిసేపు వాటి గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సూదా హనుమంతరావు, బిజెపి జిల్లా నాయకులు ఆపతి వెంకట రామారావు, మారెళ్ళ దేవేందర్, పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, బడ్డీ వెంకటయ్య, బొమ్మగాని రామనాథం, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, బ్యాంకు కౌన్సిలర్లు సురేష్, నాగరాణి, శ్రీనివాస్ ఖాతాదారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్ )జనవరి 17

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత అనే అంశంపై పోలీసులు అవగాహన సదస స్సీతో పాటు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎస్ఐ డి.నరేష్ బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జీ ప్రధానోపాధ్యాయుడు బాల్నే నాగభూషణం, ఉపాధ్యాయులు సురేందర్, అంకం రవీందర్, లక్ష్మీ, కన్నలతీనా, మండల సమన్వయకర్త సమ్మయ్య, కాంప్లెక్స్ సిఆర్పి ఎడ్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు

## గాదం నాగరాజుకు అండగా నిలిచిన బాల్య మిత్రులు

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 17 అక్షరం న్యూస్:

ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన గాదం నాగరాజు ఇటీవల జరిగిన ప్రమాదంలో తలకు తీవ్రమైన గాయాలు అవ్వడంతో కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యులు తలకి శస్త్రచికిత్స నిర్వహించారు. చికిత్స అనంతరం నాగరాజు ప్రస్తుతం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. నిరుపేద కుటుంబంలో జీవనం సాగిస్తున్న నాగరాజుకు వివాహం కాగా, భార్యతో పాటు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. ఆకస్మిక ప్రమాదం కారణంగా ఎదురైన భారీ వైద్య ఖర్చులు కుటుంబాన్ని ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేశాయి. ఇట్టి విషయం తెలుసుకున్న ఆయన చిన్ననాటి బాల్య మిత్రులు బేగంపేట హైస్కూల్ -- పదవ తరగతి స్నేహితులు మానవతా దృక్పథంతో స్పందించారు. ఇటీవల నాగరాజు ఇంటికి వెళ్లి అతన్ని పరామర్శించిన మిత్రులు, అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మనోధైర్యం కల్పించారు. అంతేకాకుండా వైద్య ఖర్చుల నిమిత్తం అందరూ ఐక్యంగా ముందుకొచ్చి తమ వంతు సహాయంగా రూపాయలు 18, 500 లను సేకరించారు. ఈ మొత్తాన్ని నాగరాజు తల్లిదండ్రులకు అందజేసి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సహాయానికి ముందుకొచ్చిన ప్రతి ఒక్క మిత్రుడు, మిత్రురాలు, అన్నదమ్ములకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. "కష్టకాలంలో మనిషికి మనిషే అండ" అనే భావనను చాటుతూ, ఈ సంఘటన సమాజానికి ఆదర్శంగా నిలిచింది.మానవతే మహత్తరమైన మతం అని మరోసారి నిరూపించిన ఈ ఐక్యతకు ఈ సేవా కార్యక్రమంలో ముందుండి నిలిచిన సోషల్ వర్కర్ నాంపల్లి. కుమార స్వామి ని పలువురు అభినందించారు . ఎన్నో సేవా కార్యక్రమాలలో ముందుండి తన వంతు కృషికి ధన్యవాదాలు తెలిపారు

# ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

- మున్సిపల్ ఎన్నికల్లో టీఆర్పీ జెండా ఎగరవేస్తాం
- జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్

పెద్దపల్లి టౌన్ జనవరి17 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు శనివారం అత్యంత ఘనంగా జరిగాయి. జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. తొలుత పెద్దపల్లి మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసిన పార్టీ శ్రేణులు, అనంతరం స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అకాసిపేట ఉదయ్ మాట్లాడుతూ రక్తం దానం చేయడం అంటే మరొకరికి ప్రాణదానం చేయడంతో సమానమని, తమ నాయకుడి పుట్టినరోజున ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం పెద్దపల్లి బస్టాండ్ కూడలిలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఈ సందర్భంగా నూతన నియామకాలను ప్రకటించారు.



పెద్దపల్లి మండల అధ్యక్షుడిగా మెరుగు చందర్‌ను, ధర్మారం మండల యువజన అధ్యక్షుడిగా నెరువట్ల నరేష్‌ను నియమించారు. అలాగే ఇతర పార్టీల నుంచి వచ్చిన పలువురు మహిళలకు కాసిపేట ఉదయ్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాసిపేట ఉదయ్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. టీఆర్పీ ప్రధానంగా బీసీల హక్కుల కోసం ఆవిర్భవించిన పార్టీ అని, రాబోయే ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను నిలబెట్టి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచించి రాబోయే రోజుల్లో టీఆర్పీ పార్టీకి పట్టం కట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ మండల, పట్టణ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు మరియు మల్లన్న అభిమానులు పాల్గొన్నారు.

## దశదినకర్మ కార్యక్రమాలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్ చిలకల వెంకట నరసయ్య



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 17 వైరా (అక్షరం న్యూస్)

రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామం కు చెందిన గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ మాజీ డైరెక్టర్ జోనబోయిన పాపయ్య తండ్రి జోన బోయిన బోధయ్య, ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామానికి చెందిన బడిగడుగుల చుక్కమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడం వలన శనివారం నాడు జరిగిన వారి దశదిన కర్మ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తూరు సింహాద్రి యాదవ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కన్న తండ్రి లేని లోటు ఆ కుటుంబానికి తీరని లోటుగా మిగిలిపోతుందని, కన్న తండ్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ కుటుంబమును ఈ స్థాయికి తీసుకుని వచ్చిన వారి స్మృతులు ఎప్పటికీ గుర్తుండిపోతాయని, విచారం వ్యక్తం చేశారు. ఎలాంటి సహకారం కావాలన్నా బాధ్యతగా మేము సహకరించగలమని అఖిలభారత యాదవ మహాసభ నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొదిల భూపతి, బండారు ప్రభాకర్, గ్రామ పెద్దలు కోటిరెడ్డి, బట్ట కోటి, సైధులు, బడుగడుగుల రామయ్య, బడగడుగుల లాలయ్య, చేతుల నాగేశ్వరరావు, కేత బోయిన లక్ష్మయ్య, కేత బోయిన లాలయ్య, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన వార్డు బిజెపి ఇంచార్జ్



జగిత్యాల / మెట్‌పల్లి / జనవరిజనవరి 17/ అక్షరం న్యూస్ :

మెట్‌పల్లి పట్టణంలోని 15వ వార్డులో శనివారం చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య పనులను వార్డు బీజేపీ ఇంచార్జ్ అరిగెల రాకేష్ పర్యవేక్షించారు. గత కొన్ని రోజులుగా వార్డులో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరగకపోవడాన్ని గమనించిన ఆయన ఈ సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన మున్సిపల్ అధికారులు సిబ్బందిని పంపించి ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులను చేపట్టారు. మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడంతో పాటు, పలు కాలనీల్లో రోడ్డుపై పడివున్న బండరాళ్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణలో చొరవ చూపి సమస్య పరిష్కారానికి కృషి చేసిన వార్డు బీజేపీ ఇంచార్జ్ అరిగెల రాకేష్‌కు, అలాగే సహకరించిన మున్సిపల్ సిబ్బందికి వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగుల రంజిత్, కురుమశెట్టి జనార్దన్, దడివె నితిన్‌తో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా మహిళా--కుటుంబ భద్రతా దినోత్సవం



జగిత్యాల జిల్లా/ మెట్‌పల్లి జనవరి 17/ అక్షరం న్యూస్:

రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు డీజీపీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "అరైవ్ అండ్ అలైవ్ " ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఐదో రోజైన శుక్రవారం మహిళా మరియు కుటుంబ భద్రతా దినోత్సవం కార్యక్రమాన్ని మెట్‌పల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆత్మనగర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ అనిల్ కుమార్, ఎస్ఐ కిరణ్ కుమార్ గౌడ్ మెట్‌పల్లి గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెల్మెట్ మరియు సీటుబెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలు, వేగ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన అవసరంపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, కుటుంబ సభ్యుల భద్రతకు రోడ్డు నియమాలు ఎంత కీలకమో వివరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలను నివారించి సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమం ప్రజల నుంచి మంచి స్పందన పొందినదని పట్టణ పోలీస్ శాఖ తెలిపారు.

## పురుగుల మందు తాగి వ్యవసాయ కూలీ ఆత్మహత్య



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), జనవరి 17: ఆర్థిక ఇబ్బందులతో పాటు కుటుంబ సమస్యల నేపథ్యంలో తీవ్ర మనస్థాపానికి గురైన వ్యవసాయ కూలీ తన వ్యవసాయ భూమి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కుసుంబాయితండ గ్రామ పంచాయతీ పరిదిలోని రామన్నగూడెంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..మరాటి వెంకన్న (45)కు భార్య విజయతో పాటు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పెద్ద కూతురు పెళ్లి చేసిన తర్వాత చిన్న కూతురు మానస తల్లిదండ్రులను విచారించకుండనే ప్రేమ వివాహం చేసుకుంది. వెంకన్నకు ఉన్న ఒక ఎకరంన్నర వ్యవసాయ భూమిలో తనకు వాటా కావాలని చిన్న కూతురు తండ్రితో గొడవ పడగా, గొడవ పెద్దమనుష్యుల వరకు వెళ్లింది. దీంతో అర ఎకరం భూమిని వెంకన్న భార్య భర్తలు తమ పోషణార్థం ఉంచుకోని, మిగతా ఎకరం భూమిని ఇద్దరు కూతుళ్లకు చెరి సగం ఇవ్వాలని, అలాగే చిన్న కూతురు మానసకు మూడు తులాల బంగారం ఇవ్వాలని పెద్దమనుష్యులు తెల్చి చెప్పారు. అంతకు మందే పెద్ద కూతురు పెళ్లి కోసం చేసిన అప్పులు ఉండడం. చిన్న కూతురుకు అనేక భూమితో పాటు మూడు తులాల బంగారం ఇవ్వాలనే నిర్ణయంతో మానసికంగా కుంగిపోయిన వెంకన్న జీవితంపై విరక్తి చెంది శనివారం వ్యవసాయ భూమి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. పురుగుల మందు తాగి ఆపస్మారక స్థితిలో పడి ఉన్న వెంకన్నను గమనించిన పొరుగు రైతులు జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. వ మృతుని భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

## జీలకుంట గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారంపై ప్రజా బాట




ఓదెల/ పెద్దపల్లి జనవరి 17(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో విద్యుత్ అధికారులు సమస్యల పరిష్కారానికి ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఏడి రవీందర్ ఏఈతో పాటు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. గ్రామంలో నెలకొన్న కరెంటు అంతరాయాలు, తక్కువ వోల్టేజ్ సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్‌లు, లైన్లకు మిడిల్ పోల్స్ సంబంధించిన ఇబ్బందులపై గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే గ్రామంలో త్వరలో జరగబోయే సమ్మక్క జాతరకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని సమ్మక్క కమిటీ సభ్యులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు గ్రామంలోని అన్ని వాడలను సందర్శించి అక్కడి కరెంట్ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సర్పంచ్ రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి ఏడి రవీందర్ ఏఈను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రౌతు మనోజ్ క్రాంతి వీర్, వార్డు సభ్యులు, విద్యుత్ శాఖ సిబ్బంది, సమ్మక్క కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ వైరా /జనవరి 17 (అక్షరం న్యూస్)

వైరా మండల పరిధిలోని ముసలమడుగు గ్రామంలో గల అంగన్వాడి కేంద్రం లో శనివారం చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి సూపర్వైజర్ టి. సరిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ తడికి మల్ల నాగార్జున, ఉప సర్పంచ్ కొరివి రాంబాయి చేతుల మీదుగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..అంగన్వాడీ కేంద్రం లో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుంది అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం " లోపు పిల్లలకు చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి నాగేశ్వరరావు, అంగన్వాడి టీచర్ లు వి సంపూర్ణ , బి మాధవి ,కే రాధా రుక్మిణి, కే ఆరాధన, స్థానిక స్కూల్ టీచర్లు ఉషారాణి, సుభాషిని , అంగనవాడి ఆయాలు బి కృష్ణకుమారి, వి ధనమ్మ , గ్రామ దీపిక కే కోటమ్మ , గ్రామ నాయకులు సిహెచ్ శ్రీనివాసరావు, జె.కృష్ణ , వి బాబురావు అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

- రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్




రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 17 అక్షరం న్యూస్:

రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్ అన్నారు. శనివారం అరైవ్ ఎలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సెర్ఫ్ కార్యాలయంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తాడవేని శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అని తెలిపారు. ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపరాదని, ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించాలని, సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. వ్యక్తిగత జాగ్రత్తలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అన్నారు. రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణిస్తే వారి కుటుంబం రోడ్డున పడుతుందని కావునా అంతా జాగ్రఅబశ్రీశ్రీత్తఅబశ్రీశ్రీలు పాటిస్తూ సురఅబశ్రీశ్రీక్షితంగా గఅబశ్రీశ్రీమ్యఅబశ్రీశ్రీస్థానాలఅబశ్రీశ్రీకు చేరుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలను నడపవద్దని, రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఉండాలని సూచించారు. రోడ్డు భద్రత, అవగాహన కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతా ఏర్పాట్ల అంశాలపై మహిళలు రంగవల్లులు ప్రదర్శించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రతిభ చూపిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, సెర్ఫ్ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## అరెల్వ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా

# పాఠశాలలో రోడ్డు భద్రతపై వ్యాసరచన పోటీలు

ఓదెల/ పెద్దపల్లి జనవరి 17(అక్షరం న్యూస్)

ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం జెడ్పిహెచ్ఎస్ పోత్కపల్లి హైస్కూల్ ఆవరణలో. అరెల్వ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా విస్తృత రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ







కార్యక్రమం ద్వారా విద్యార్థులు, మహిళలు, గ్రామస్తుల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు



రోడ్డు భద్రత అంశాలపై అవగాహన కల్పించేందుకు వ్యాస రచన, రైటింగ్ పోటీలు నిర్వహించగా, మహిళా సోదరీమణుల కోసం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ, రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనేనని పేర్కొన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వడం అత్యంత ప్రమాదకరమని, డ్రంక్ అండ్ డ్రైవ్




చేయరాదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ ప్రయాణికులు సీట్‌బెల్ట్ వినియోగించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తేనే ప్రతి ఒక్కరూ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవడం సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఓదెల ఎంఈఓ రమేష్ స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కన్నుల పండువగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-17(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామం లో స్వయం వ్యక్త శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగిం ది. శనివారం స్వామివారి కల్యాణ మహోత్సవం వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారుస్వామి అమ్మ వార్లను గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు చేపట్టారు. కళ్యాణ అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు నేడు మాఘా అమావాస్య జాతర గిరిప్రదక్షిణ ఉంటుందని మరుసటి రోజు సోమవారం రోజున శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం ఉంటుందని ఆలయ అర్చకులు కొండపాక నరసింహాచార్యులు తెలిపారు ఈ కార్యక్రమం లో గోపీ కృష్ణ ఆచార్య లు. భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## ముస్లిం మైనార్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం



కాల్వ శ్రీరాంపూర్/జనవరి 17/ అక్షరం న్యూస్:

మండలంలోని కేజీఎన్ ఫంక్షన్ హాల్లో శనివారం ముస్లిం మైనార్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచులకు, వార్డు సభ్యులకు మరియు ప్రజా ప్రతినిధులకు, పాత్రికేయ మిత్రులకు సన్మాన సభ ఏర్పాటు చేశారు ఈ సల్మాన సభ కార్యక్రమానికి గోరిమియా అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మత శ్రామిక ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకునే రంజాన్ అప్పుడు ఒక వేదికగా కలుసుకోవడం జరుగుతుందన్నారు అప్పుడు కులాలు మతాలు సంబంధం లేకుండా శుభాకాంక్షలు తెలుపుకోవడం ఒక ఆనవాళితిగా వస్తుందన్నారు అదేవిధంగా హిందువుల పండగలకు కూడా అందరూ రాకపోయినా కొంతమంది శుభాకాంక్షలు తెలుపుకోవడం ఆనవాయితీగా ఉందన్నారు మనల్ని మీ ఇంటికి పిలవడం ఒక ఆచార్యంగా సాంప్రదాయంగా కొనసాగుతుంది అయితే అలాంటి తరుణంలో పెద్దలు చెప్పినట్టు మతాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా ఈ మండలంలోని అందరి సర్పంచులకు ఒక వేదిక ఏర్పాటు చేసి శు భాకాంక్షలు తెలపడం సన్మానం చేయడం ఒక కొత్త అనవాయితీ అని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మజీద్ కమిటీ అధ్యక్షులు, ముస్లిం సోదరులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

## రెండు మహిళా సంఘాల భవనాల మంజూరు

- **స్థల పరిశీలనకు వచ్చిన సీసీ భైరి సురేఖకు ఘన సన్మానం.**

జగిత్యాల జిల్లా/మెట్ పల్లి/జనవరి 17/అక్షరం న్యూస్: -

డివిజన్ లోని వేంపేట్ గ్రామానికి అదనంగా రెండు మహిళా సంఘాల భవనాలు మంజూరు అయిన సందర్భంగా స్థల పరిశీలన కోసం గ్రామానికి వచ్చిన మహిళా సంఘాల కమ్యూనిటీ కో-- ఆర్డినేటర్ (సీసీ) భైరి సురేఖ ని సర్పంచ్




గోరుమంతుల ప్రవీణ్ కుమార్ ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చంద్రాచారి దశకంతరాజు, జెల్ల శ్రీనివాస్ యాదవ్‌లు పాల్గొని సీసీని అభినందించారు. ఈ సందర్భంగా భైరి సురేఖ మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా రుణాలు పొందుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని, మహిళల అభివృద్ధి ద్వారానే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని సర్పంచ్ ప్రవీణ్ కుమార్, వార్డు సభ్యులు భరోసా ఇచ్చారు. అలాగే ప్రతి మహిళకు పథకాలపై పూర్తి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల వీవోఏలు పల్లి విజయ, జెల్ల లాస్యలు పాల్గొన్నారు.



## వైరా బస్టాండ్ లో పిక్ పోకెటింగ్..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 17 వైరా (అక్షరం న్యూస్)

వైరా బస్టాండ్ లో శనివారం సాయంత్రం సుమారు 3.30 గంటల సమయంలో ఒక మహిళ బ్యాగు లోనుంచి 10 వేల నగదు, బంగారు మంగళ సూత్రం బిళ్ళ, సెల్ ఫోన్ దొంగిలించారు. వైరా ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం ఎర్రుపాలెం మండలం సఖిన వీడు గ్రామానికి చెందిన కడియాల పుష్పలత సత్తుపల్లి వెళ్లేందుకు వైరా వచ్చి తిరిగి సత్తుపల్లి వెళ్లేందుకు బస్ ఎక్కుతున్న సమయం లో పుష్పలత బ్యాగులో ఉంచిన నగదు,బంగారు మంగళ సూత్రం బిళ్ళ,5000 రూపాయల విలువకలిగిన సెల్ ఫోన్ దొంగిలించారు. బాధితురాలు సమీపం లోని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా ఎస్ఐ పి. రామారావు బస్టాండ్ లోనిసి సి పుటేజ్ లు పరిశీలించగా ముగ్గురు మహిళలు దొంగతనానికి పాల్పడినట్లు బయట పడినట్లు తెలిపారు. బస్టాండ్ లో రద్దీగా ఉన్న బస్సుల వద్దకు వెళ్ళి ప్రయాణీకుల్లాగా బస్ ఎక్కుతూ దొంగతనానికి పాల్పడు తిన్నట్లు తెలిపారు. అట్టి మహిళ ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలని ఎస్ కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం...



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 17 (అక్షరం న్యూస్)

కూసుమంచిలో గిరిజన బాలుర హాస్టల్ నందు గిరిజన సంక్షేమ శాఖ, ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలోవసతి గృహ సంక్షేమ అధికారులకు మరియు ప్రధానోపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి నారీ విజయలక్ష్మి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతి గృహాలలో నిర్వహించాల్సిన రికార్డుల ప్రాముఖ్యత, నిబంధనల ప్రకారం నిర్వహణ విధానం, పర్యవేక్షణ అంశాలపై విస్తృతంగా అవగాహన కలిగి ఉండాలని,త్వరలో జరిగే 10వ తరగతి పరీక్షలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా గిరిజన సంక్షేమ వసతి గృహాలలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూను ఖచ్చితంగా, సక్రమంగా అమలు చేయాలని, భోజన నాణ్యత, పోషక విలువలు తప్పనిసరిగా పాటించాలన్నారు. తదనంతరం రికార్డుల నిర్వహణపై నిపుణులచే శిక్షణ ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఏటీడీవో సత్యవతి, వైరా ఐటీడీవో ఏసీఎంఓ స్థానిక వసతి గృహ సంక్షేమ అధికారి కే తిరుపతి రావు,గిరిజన సంక్షేమ శాఖకు చెందిన ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలపై టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో డిఈఓకు ప్రాతినిధ్యం



రాజన్న సిరిసిల్ల, జనవరి- 17 (అక్షరం న్యూస్):

పలు ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలపై టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. 2024 వేసవి సెలవుల్లో ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్న మెడికల్ బిల్లులు వెంటనే చెల్లించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి స్పందిస్తూ ఎన్నికల విధులు నిర్వహించిన వారికి ఈఎల్ ఉత్తర్వులు త్వరలోనే ఇస్తామని మెడికల్ బిల్లులకు సంబంధించిన సెక్షన్ ఇన్చార్జి ఖాళీగా ఉండటం వల్ల కొంత ఆలస్యం జరిగిందని ఇప్పుడు ఎలాంటి సమయపాలన చేయకుండా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని సంబంధిత నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఐదు మున్సిపాలిటీలకు ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

- రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలతో మున్సిపల్ రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి.
- డ్రా పద్ధతిలో మహిళా రిజర్వేషన్లు ఖరారు.
- పారదర్శకంగా మున్సిపాలిటీ రిజర్వేషన్ల ఖరారు రాజకీయ పార్టీల హాజరు.
- సజావుగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలి.
- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.




జగిత్యాల/ జనవరి 17/అక్షరం న్యూస్:

జగిత్యాల జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలకు సంబంధించిన మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియ శనివారం పూర్తయింది. జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ రిజర్వేషన్ల ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీల్లోని కౌన్సిలర్ పదవులను ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు జనరల్ కేటగిరీల వారిగా విభజించి రిజర్వేషన్లను ఖరారు చేశారు. అనంతరం మహిళలకు కేటాయించాల్సిన రిజర్వేషన్లను డ్రా పద్ధతి ద్వారా నిర్ణయించారు. ఈ రిజర్వేషన్ల ఖరారు కార్యక్రమం పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలోనిర్వహించబడిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్సిపల్ శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు ఈ ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షిస్తూ పాల్గొన్నారు. సజావుగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులు, ప్రజలు సహకరించాలని కోరారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగానే మున్సిపాలిటీల రిజర్వేషన్లను ఖరారు చేశామని తెలిపారు. మహిళా రిజర్వేషన్లను పూర్తిగా డ్రా పద్ధతిలో ఖరారు చేయడం జరిగిందని, ఎక్కడా వివక్షకు తావు లేకుండా ప్రక్రియను నిర్వహించామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం మొత్తం ప్రశాంత వాతావరణంలో, నియమ నిబంధనలకు అనుగుణంగా పూర్తయిందని చెప్పారు. రిజర్వేషన్లకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారికంగా నమోదు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం సజావుగా కొనసాగేందుకు అన్ని వర్గాలు సమన్వయంతో పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజగౌడ్, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### కొత్తగూడెం, అశ్వరావుపేట, ఇల్లందు మున్సిపాలిటీ

# కార్పొరేషన్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు...





- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / జనవరి 17/ అక్షరం న్యూస్ –:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, అశ్వరావుపేట మున్సిపాలిటీ మరియు ఇల్లందు మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ లాటరీ పద్ధతిలో నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మరియు నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకతతో రిజర్వేషన్ ప్రక్రియను చేపట్టినట్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు సంబంధిత అధికారుల సమక్షంలో లాటరీ ప్రక్రియ పూర్తయినట్లు స్పష్టం చేశారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 60 వార్డులున్నాయి. వీటిలో ఎస్టీ 11, ఎస్సీ 12, బీసీ 7, సాధారణ మహిళలు 30 మరియు అన్‌రిజర్వ్ 14 వార్డులు ఉన్నాయి. ఎస్టీ వార్డులు 20, 34, 9, 33, 23, 19, 3, 48, 31, 52, 32 గా ఖరారు అయ్యాయి. వీటిలో మహిళలు 34, 52, 31, 23, 9, జనరల్ వర్గానికి 20, 33, 19, 3, 48, 32 అనుగుణంగా ఉన్నాయి. ఎస్సీ వార్డులు 18, 47, 24, 13, 26, 17, 43, 15, 12, 27, 35, 28; మహిళలు 18, 13, 27, 15, 12, 35, జనరల్ 47, 24, 26, 17, 43, 28 గా ఉన్నాయి. బీసీ వార్డులు 46, 59, 21, 60, 30, 55, 53; మహిళలు 46, 60, 21, జనరల్ 59, 30, 55, 53. సాధారణ మహిళలు 10,5,11,54,36,7,22,4,56,8,41,37,57,2,1,16 అన్‌రిజర్వ్ వార్డులు 5, 6, 14, 25, 29, 38, 39, 40, 42, 44, 45, 49, 50, 58 గా నిర్ణయించబడ్డాయి. అశ్వరావుపేట మున్సిపాలిటీ 22 వార్డులతో ఉంది. ఎస్టీ 3 (12, 14, 9) వార్డులు, వీటిలో మహిళ 12, జనరల్ 14, 9. ఎస్సీ 4 (2, 21, 7, 22), మహిళలు 2, 21, జనరల్ 7, 22. బీసీ 4 (1, 3, 4, 5), మహిళలు 4, 5, జనరల్ 1, 3. సాధారణ మహిళలు 6 (6, 8, 15, 16, 17, 20), అన్‌రిజర్వ్ 5 (10, 11, 13, 18, 19) గా ఖరారు అయ్యాయి. ఇల్లందు మున్సిపాలిటీ 24 వార్డులతో ఉంది. ఎస్టీ 2 (3, 11), మహిళ 11, జనరల్ 3. ఎస్సీ 4 (12, 14, 21, 24), మహిళలు 12, 24, జనరల్ 14, 21. బీసీ 6 (2, 9, 10, 13, 15, 17), మహిళలు 2, 9, 15, జనరల్ 10, 13, 17. సాధారణ మహిళలు 6 (4, 5, 6, 16, 18, 19), అన్‌రిజర్వ్ 6 (1, 7, 8, 20, 22, 23) గా ఖరారు అయ్యాయి. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వివరించారు, ఈ రిజర్వేషన్లు 2011 జనాభా ఆధారంగా, బీసీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరిస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలు మరియు మార్గదర్శకాలకు అనుగుణంగా ఖరారు చేయబడ్డాయి. లాటరీ ద్వారా ఖరారైన రిజర్వేషన్ల పూర్తి వివరాలను ప్రభుత్వం మరియు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కి నివేదించనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సంబంధిత మున్సిపల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది మరియు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొంగులేటి..






ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 17 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి కావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం రాత్రి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జనవరి 18న జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్, పైలాన్ ఆవిష్కరణ, నర్సింగ్ కళాశాల వద్ద చేసిన ఏర్పాట్లను పరిశీలించి



అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఎటువంటి తప్పులు జరగకుండా ఏర్పాట్లు పూర్తి కావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సీఎం పర్యటన లో డిప్యూటీ సీఎం, మంత్రులు, ఇతర వివిఐపి, వీఐపీలు పాల్గొంటారని తెలిపారు. ఈ తనిఖీలో మంత్రి వెంట ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి.



శ్రీనివాస రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.



## ఎస్‌కెఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు వినతిపత్రం



జగిత్యాల/ జనవరి 17/ అక్షరం న్యూస్ :

జగిత్యాల ఎస్.కె.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందించారు. శనివారం ఎస్.కె.ఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కళాశాల అభివృద్ధికి సంబంధించిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కళాశాలలో మహిళలు, పురుషుల కోసం వేర్వేరు వసతి గృహాలు (హాస్టళ్లు), ఆధునిక ఆడిటోరియం నిర్మాణం, అలాగే కొత్త పీజీ కోర్సుల మంజూరు చేయాలని మంత్రి ని కోరారు. ఈ సదుపాయాలు అమలులోకి వస్తే జగిత్యాల ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య మరింత చేరువవుతుందని వివరించారు. వినతిపత్రానికి స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి సానుకూల స్పందనకు కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిపాదిత వసతులు త్వరలో అమలులోకి వచ్చి, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు గొప్ప ప్రయోజనం చేకూరుతుందని కళాశాల వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. శ్రీనివాస్, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ ఆఫీసర్, జూలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పర్లపల్లి రాజు, వాణిజ్య విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ అంకం గోవర్ధన్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## నేడు సీఎం రేవంత్ రెడ్డి పాలేరు నియోజకవర్గ పర్యటనను జయప్రదం చేయండి ..

- తుంబూరు దయాకర్ రెడ్డి పిలుపు..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 17 (అక్షరం న్యూస్)


పాలేరు: మన ప్రియతమ నేత, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మన పాలేరు నియోజకవర్గంలో ఈ నెల 18న ఆదివారం (నేడు) ఉదయం 10:30 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ పర్యటనను భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మద్దులపల్లి వేదికగా సీఎం 100 పడకల ఆసుపత్రి (కూసుమంచి), జేఎన్టీయూ కళాశాల, మున్నేరు–పాలేరు లింక్ కెనాల్ పనులకు శంకుస్థాపన చేస్తారు. అలాగే నర్సింగ్ కళాశాల మరియు కొత్త వ్యవసాయ మార్కెట్‌ను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఆత్మ కమిటీ, సీడీసీ, మార్కెట్ కమిటీల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, దేవాలయ కమిటీ బాధ్యులు మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరూ ఉదయం 10:30 గంటలకే హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## పేదల సొంత ఇంటి కలకు శుభారంభం చేసిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శ్రీ ఎండీ అయూబ్



వరంగల్ జిల్లా/ వరంగల్ / జనవరి 17/ అక్షరం న్యూస్ –:

వరంగల్ నగరంలోని 41వ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ పథకం లబ్ధిదారు శ్రీమతి శైదాది బేగం నివాసాన్ని వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఎండీ అయూబ్ సందర్శించి ముగ్గు పోసి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అయూబ్ మాట్లాడుతూ--- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పాలన సాగిస్తోందని తెలిపారు. హౌసింగ్ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషితో ఇందిరమ్మ ఇళ్లు వంటి గృహ నిర్మాణ పథకాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. పేదల పక్షపాతి మంత్రి కొండా సురేఖ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందే విధంగా నిరంతరం కృషి చేస్తున్నారని మహమ్మద్ అయూబ్ తెలిపారు. ప్రజల జీవితాల్లో భద్రత, గౌరవం, అభివృద్ధి తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.



# గులాబీ పువ్వుల రెక్కలను ఇలా నాచురల్‌గా ఉపయోగించి మీ అందాన్ని మరింత పెంచుకోండి..!



గులాబీ పువ్వులను కవులు అందానికి మారుపేరుగా వర్ణిస్తారన్న విషయం తెలిసిందే. గులాబీ పువ్వుల అంత అందంగా ఉన్నావని అంటుంటారు. అయితే వాస్తవానికి గులాబీ పువ్వులను వివిధ రకాల సౌందర్య సాధన ఉత్పత్తుల తయారీలోనూ ఉపయోగిస్తారు. గులాబీ పువ్వులను సబ్బులు, షాంపూలు, ఆయిల్స్, క్రీములు వంటి వాటి తయారీలో వాడతారు. ఇవి మన చర్మానికి, శిరోజాలకు సంరక్షణను అందిస్తాయి. అయితే ఆయా ఉత్పత్తులు అన్నీ కృత్రిమమైనవి. వాటిల్లో రసాయనాలు అధికంగా ఉంటాయి. కనుక అవి దీర్ఘకాలంలో మన చర్మానికి హాని చేస్తాయి. కనుక ఆయా ఉత్పత్తులను వాడడం కన్నా నేరుగా గులాబీ పువ్వులను వాడితేనే ఎక్కువ మేలు జరుగుతుంది. గులాబీ పువ్వులతో పలు ఇంటి చిట్కాలను పాటించడం వల్ల చర్మాన్ని సంరక్షించుకోవచ్చు. దీంతో ముఖంపై ఉండే ముడతలు, మొటిమలు, మచ్చలను తగ్గించుకోవచ్చు. వృద్ధాప్య ఛాయలు తగ్గి యవ్వనంగా కనిపిస్తారు. చర్మం కాంతివంతంగా మారుతుంది.

## రోజ్ వాటర్..

మార్కెట్‌లో మనకు కంపెనీల్లో తయారు చేసిన రోజ్ వాటర్ లభిస్తుంది. కానీ దీన్ని మనం ఇంట్లోనే సులభంగా తయారు చేసుకోవచ్చు. గులాబీ పువ్వుల రెక్కలను సేకరించి నీటిలో వేసి 48 గంటల పాటు నానబెట్టాలి. దీంతో ఆ రెక్కలలో ఉండే సారం నీటిలోకి వెళ్తుంది. దీని వల్ల రోజ్ వాటర్ రెడీ అవుతాయి. ఈ వాటర్‌ను పలు చిట్కాలలో ఉపయోగించవచ్చు. లేదా నేరుగా కూడా వాడవచ్చు. ఈ వాటర్‌ను సీసాలో నిల్వ చేసుకుంటే ఎప్పుడు కావాలంటే అప్పుడు ఉపయోగించవచ్చు. ఇక ఈ వాటర్‌ను రాత్రి పూట ముఖానికి రాసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. దీంతో ఈ వాటర్ చక్కని టోనర్‌లా పనిచేస్తుంది. ముఖంపై ఉండే మృత కణాలు తొలగిపోతాయి. చర్మానికి కాంతి లభిస్తుంది. అందంగా కనిపిస్తారు. అలాగే కాస్త గంధం తీసుకుని అందులో మెత్తగా చేసిన గులాబీ పువ్వుల రెక్కలు, రోజ్ వాటర్, కొన్ని చుక్కల తేనెను వేసి కలపాలి. దీంతో పేస్ట్‌లా మారుతుంది. ఈ పేస్ట్‌ను ముఖానికి రాసుకుని పది నిమిషాల తరువాత గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా చేయడం వల్ల మొటిమలు, మచ్చలు తగ్గుతాయి. ముఖం కాంతివంతంగా మారుతుంది.

## నల్లని వలయాలకు..

రోజ్ వాటర్‌లో రెండు దూది ఉండల్ని నానబెట్టి అనంతరం వాటిని తీసి కళ్ల మీద ఉంచాలి. అలా పది నిమిషాల పాటు ఉంచిన తరువాత వాటిని తీసేయాలి. అనంతరం గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా ప్రతి రోజూ రాత్రి నిద్రపోయే ముందు చేయాలి. దీని వల్ల కళ్ల కింద ఉండే నల్లని వలయాలు తొలగిపోతాయి. ఇక పొడి చర్మం ఉన్నవారికి గులాబీ పువ్వుల రెక్కలు ఎంతో మేలు చేస్తాయి. చర్మానికి కావల్సిన తేమను అందించి చర్మం మృదువుగా మారేలా చేస్తాయి. గులాబీ పువ్వుల రెక్కలను సహజసిద్ధమైన మాయిశ్చరైజర్‌గా కూడా ఉపయోగించవచ్చు. కనుక చలికాలంలో వీటితో ఎంతో మేలు జరుగుతుంది. గులాబీ పువ్వుల రెక్కల్లో ఉండే సహజసిద్ధమైన నూనెలు చర్మాన్ని పొడిబారకుండా చూస్తాయి. దీంతో చలికాలంలో చర్మం పగలకుండా ఉంటుంది. గులాబీ పువ్వుల రెక్కలను మెత్తని పేస్ట్‌లా మార్చి అందులో కాస్త రోజ్ వాటర్‌ను కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి 15 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా చేస్తుండడం వల్ల ముఖానికి తేమ లభించి మృదువుగా మారుతుంది. దీన్ని శరీరంలోని ఇతర భాగాలపై ఉండే చర్మంపై కూడా రాయవచ్చు. దీంతో చర్మం తేమగా మారి మృదువుగా ఉంటుంది.

## విటమిన్ సి..

గులాబీ పువ్వుల రెక్కల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల చర్మం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంటుంది. గులాబీ పువ్వుల రెక్కలతో సహజసిద్ధమైన సన్ స్క్రీన్ లోషన్‌ను తయారు చేసి కూడా వాడవచ్చు. ఇందుకు గాను గులాబీ పువ్వుల రెక్కలను మెత్తని పేస్ట్‌లా చేసి అందులో కీరదోస రసం, గ్లిజరిన్ వేసి కలపాలి. అనంతరం ఈ మిశ్రమాన్ని నిల్వ చేసుకుని అవసరం అనుకున్నప్పుడు వాడాలి. బయటకు వెళ్లినప్పుడు30 నిమిషాల ముందు ఈ మిశ్రమాన్ని ముఖం, మెడ భాగాలపై రాయాలి. ఇది సహజసిద్ధమైన సన్ స్క్రీన్ లోషన్ లా పనిచేస్తుంది.

సూర్య కిరణాల బారి నుంచి, దుమ్ము, ధూళి నుంచి చర్మాన్ని రక్షిస్తుంది. ఇక కొన్ని నీటిని తీసుకుని అందులో కొన్ని గులాబీ పువ్వుల రెక్కలు, కొన్ని బాదంపప్పును వేసి రాత్రంతా నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం వాటిని మెత్తని పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని స్క్రబర్‌లా వాడుకోవచ్చు. దీని వల్ల చర్మంపై ఉండే మృత కణాలు తొలగిపోతాయి. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. పార్టీలకు రెడీ అయ్యే వరకు చక్కని లుక్‌లో కనిపిస్తారు. ఇలా గులాబీ పువ్వుల రెక్కలను సహజసిద్ధంగా ఉపయోగించి అందాన్ని పెంచుకోవచ్చు.

# మీ ఇంట్లో దోమలు ఉన్నాయా..? అయితే ఈ మొక్కలను పెంచుకోండి..!



ఎన్ని సీజన్లు మారినా కూడా దోమలు అనేవి ఎప్పుడూ ఉంటూనే ఉంటాయి. వర్షాకాలం సీజన్‌లోనే కాదు, ప్రతి కాలంలోనూ దోమలు మనల్ని కుట్టి ఇబ్బందులు పెడుతూనే ఉంటాయి. ఈ క్రమంలోనే దోమలు అంటే ప్రజలు హడలిపోతుంటారు. ముఖ్యంగా చిన్నారులను దోమలు కుట్టి వారికి ఎక్కడ జ్వరాలు వస్తాయో, వారు ఎలా ఇబ్బంది పడతారో అని పెద్దలు ఆందోళన చెందుతారు. ఈ క్రమంలోనే దోమలను తరిమేందుకు అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే పలు రకాల మొక్కలను ఇంట్లో పెంచుకుంటే అవి దోమలను తరిమే ఔషధ మొక్కలుగా పనిచేస్తాయి. అలాగే గాలిని సైతం శుద్ధి చేస్తాయి. కొన్ని రకాల మొక్కల నుంచి వచ్చే వాసన దోమలకు పడదు. ఈ క్రమంలో అలాంటి మొక్కలను ఇంట్లో పెంచుకోవడం వల్ల చాలా సులభంగా దోమలను తరిమేయవచ్చు.

## ది ఫోర్ ఒ క్లాక్ ఫ్లవర్..

దోమలను తరిమేయడంలో ది ఫోర్ ఒ క్లాక్ ఫ్లవర్ అనే మొక్క అద్భుతంగా పనిచేస్తుంది. దీన్నే అనే శాస్త్రీయ నామంతోనూ పిలుస్తారు. ఈ మొక్క పెరూ దేశానికి చెందినది. మన దేశంలో ప్రస్తుతం అనేక నర్సరీల్లో దీన్ని విక్రయిస్తున్నారు. ఈ మొక్కను ఇంట్లో పెంచుకోవడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. ఇది మధ్యాహ్నం, సాయంత్రం సమయంలో పూలను పూస్తుంది. కనుకనే ఆ మొక్కకు ఆ పేరు వచ్చింది. ఈ మొక్కకు చెందిన పువ్వులు దోమలను తరిమేస్తాయి. అలాగే దోమ లార్వాను కూడా నాశనం చేస్తాయి. ఈ మొక్కను ఇంట్లో ద్వారాలు, కిటికీల వద్ద చాలా సులభంగా పెంచుకోవచ్చు. దీంతో దోమలను తరిమేయవచ్చు. దోమల నుంచి రక్షణ లభిస్తుంది.

## లావెండర్..

తులసి మొక్కను సాధారణంగా చాలా మంది ఇంటి బయట పెంచుతారు. కానీ దీన్ని ఇంట్లో కూడా పెంచుకోవచ్చు. ఇందులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. దీని నుంచి వచ్చే వాసన దోమలకు పడదు. కనుక తులసి మొక్కను ఇంట్లో పెంచుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. తులసి ఆకులు అనేక ఔషధ గుణాలను కలిగి ఉండి పలు వ్యాధులను నయం చేయడంలో సహాయం చేస్తాయి. తులసి ఆకులకు దోమలను తరిమే శక్తి ఉంటుంది. తులసి ఆకుల రసాన్ని కొద్దిగా తీసుకుని నీటిలో కలిపి ఆ మిశ్రమాన్ని బాటిల్‌లో పోసి ఇంట్లో దోమలు ఉండే ప్రదేశాల్లో స్ప్రే చేయాలి. దీని వల్ల దోమలు పారిపోతాయి. అలాగే ఇంట్లో తులసి మొక్కను కూడా పెంచుకోవచ్చు. ఇక లావెండర్ అనే మొక్కను సైతం ఇంట్లో పెంచుకోవచ్చు. ఇది కూడా దోమలను తరిమేస్తుంది. లావెండర్ మొక్క పువ్వుల నుంచి అద్భుతమైన వాసన వస్తుంది. ఇది దోమలకు నచ్చదు. కనుక ఈ మొక్కను ఇంట్లో పెట్టుకుంటే మేలు జరుగుతుంది. ఈ మొక్క గాలిని సైతం శుద్ధి చేస్తుంది. స్వచ్ఛమైన గాలిని అందిస్తుంది. కనుక లావెండర్ మొక్కను ఇంట్లో పెంచుకోవాలి.

## బంతి పూల మొక్కలు..

బంతి పూల మొక్కలను చాలా మంది తమ ఇంటి ఆవరణలో పెంచుకుంటారు. అయితే ఈ మొక్కలను ఇంట్లోనూ పెంచుకోవచ్చు. ఈ పువ్వుల నుంచి వచ్చే వాసన కూడా దోమలకు పడదు. బంతి పూల మొక్కలు కూడా దోమలను తరిమేస్తాయి. ఈ పువ్వులను కాస్తంత నలిపి చర్మానికి రాసుకుంటే దోమలు కుట్టవు. ఇలా ఈ మొక్క మనకు దోమల నుంచి రక్షణను అందిస్తుంది. అలాగే ఈ మొక్కలు గాలిని సైతం శుద్ధి చేయగలవు. కనుక ఈ మొక్కను కూడా ఇంట్లో పెంచుకోవచ్చు. ఇక జెరేనియం అనే మొక్కను ఇంట్లో పెంచుకుంటున్నా ఉపయోగం ఉంటుంది. ఈ మొక్క పువ్వుల వాసన నిమ్మకాయల వాసనను పోలి ఉంటుంది. ఈ మొక్క వాసన కూడా దోమలకు నచ్చదు. కనుక ఈ మొక్కను కూడా ఇంట్లో పెంచుకోవచ్చు. ఇలా ఆయా మొక్కలను ఇంట్లో పెంచుకుంటే దోమలను సులభంగా తరిమేయవచ్చు.

# నిమ్మకాయ ఊబకాయాన్ని తగ్గిస్తుందా?

ఇంటర్నెట్ డెస్క్: నిమ్మకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. కానీ ముఖ్యంగా, నిమ్మకాయ బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది.

ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం, నిమ్మకాయ బరువు తగ్గడానికి సహాయపడటమే కాకుండా, బరువు పెరగడాన్ని నెమ్మదింపజేసే లక్షణాలను కూడా కలిగి ఉంది.రోజువారీ ఆహారంలో నిమ్మకాయను చేర్చుకోవడం వల్ల కొవ్వు కరుగుతుంది. బరువు తగ్గడానికి ఇది సహజ మార్గాలలో ఒకటి. పుష్కలంగా నీరు తాగడం వల్ల కేలరీలు వేగంగా బర్న్ అవుతాయి.

నిమ్మరసం విషయానికి వస్తే, చాలా మంది నిమ్మకాయ నీటిని ఇష్టపడతారు. నిమ్మరసంతో కలిపిన నీరు తాగడం వల్ల కేలరీలు బర్న్ అవుతాయి. శరీరం నుండి విష పదార్థాలు బయటకు పోతాయి అని నిపుణులు అంటున్నారు. ఈ విధంగా, మీరు బరువు తగ్గవచ్చు. టీ లేదా కాఫీ తాగే బదులు, మీ రోజును సాధారణ నిమ్మకాయ నీటితో ప్రారంభించడం మంచిది.

## ఈ విధంగా సహజంగా బరువు తగ్గవచ్చు

నిమ్మకాయ నీరు తాగడం వల్ల శరీరానికి సరైన మొత్తంలో విటమిన్ సి లభిస్తుంది. ఇది కడుపులో జీర్ణక్రియకు అవసరమైన ఆమ్లాన్ని ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది, మొత్తం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇంకా, నిమ్మకాయ నీరు తాగడం వల్ల మీకు కడుపు నిండినట్లు అనిపిస్తుంది.

ఇది ఆకలిని అరికట్టడంలో సహాయపడుతుంది. నిమ్మకాయలోని సిట్రస్ ఫ్లేవనాయిడ్లు శరీర కొవ్వును కరిగించడంలో చాలా సహాయపడతాయి. నిమ్మరసంలో అల్లం జోడించడం వల్ల ఇది మరింత ప్రభావవంతంగా ఉంటుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

# మీ నాలుక ఏ రంగులో ఉంది..? దాన్ని బట్టి మీకున్న వ్యాధి ఏమిటో ఇలా సులభంగా గుర్తించండి..!



మనం తినే ఆహారానికి సంబంధించి వాసనను చూపే శక్తి ముక్కుకు ఉంటుంది. వాసన చూడగానే కొన్ని వంటకాలను తినాలనిపిస్తుంది. ఇక నాలుక ద్వారా ఆ వంటకాలను రుచి చూస్తాం. అయితే నాలుక అనేది కేవలం రుచిని తెలపడం మాత్రమే కాదు, ఇంకా అనేక పనులు చేస్తుంది. మనకు కలిగే అనారోగ్య సమస్యలు లేదా వ్యాధులకు సంబంధించిన లక్షణాలను అది ముందుగానే తెలియజేస్తుంది. అందుకనే డాక్టర్ల వద్దకు వెళ్లినప్పుడు వారు ముందుగా నాలుకను చూస్తారు. దీంతో మనకు ఉన్న రోగాలను వారు సులభంగా గుర్తించగలుగుతారు. మనకు వచ్చే అనేక వ్యాధులకు సంబంధించిన లక్షణాలు ముందుగా నాలుకపైనే మనకు తెలుస్తాయి. కొన్ని రకాల వ్యాధులు ఉన్నప్పుడు నాలుక రంగు మారడం లేదా నాలుకపై పూత, పుండ్లు రావడం, తెల్లగా లేదా ఇతర రంగుల్లో పూత వేసినట్లు కనిపించడం వంటివి నాలుకపై దర్శనమిస్తుంటాయి. వాటిని బట్టి డాక్టర్లు మనకు వచ్చిన వ్యాధిని నిర్ధారించి అందుకు అనుగుణంగా చికిత్స ఇస్తారు. అయితే నాలుక ఉన్న పరిస్థితిని బట్టి మనం కూడా కొన్ని రకాల వ్యాధులను ముందుగానే తెలుసుకోవచ్చు.

## నాలుకపై తెల్లని పూత ఉంటే..

నాలుక చాలా వరకు లైట్ పింక్ రంగులో ఉంటుంది. ఎలాంటి రోగం లేదా అనారోగ్య సమస్య లేకుండా ఆరోగ్యవంతంగా ఉన్నవారి నాలుక ఇలా లేత పింక్ రంగులో దర్శనమిస్తుంది. ఇలా నాలుక ఉంటే ఎలాంటి రోగాలు లేవని, ఆరోగ్యంగానే ఉన్నారని అర్థం చేసుకోవాలి. అయితే ఇలా నాలుక ఉన్నప్పుడు దానిపై కాస్త తెల్లని పూత ఉన్నా ఫర్వాలేదు. ఆరోగ్యంగానే ఉన్నారని గుర్తించాలి. ఇక నాలుకపై తెల్లని రంగు పూత మరీ అధికంగా ఉంటే అలాంటి వారు నోటి సమస్యలతో బాధపడుతున్నారని అర్థం. నోరు శుభ్రంగా లేకపోయినా, దంతాలు, చిగుళ్ల సమస్యలు ఉన్నా లేదా శరీరం డీహైడ్రేషన్ బారిన పడినా ఇలా నాలుకపై తెల్లని పూత అధికంగా కనిపిస్తుంది. అలాగే ఫ్లూ వంటి సమస్యలు ఉన్నా ఇలాగే అవుతుంది. కనుక నాలుకపై తెల్లని పూత మరీ అధికంగా ఉంటే అలాంటి వారు డాక్టర్‌ను సంప్రదించి తగిన అనారోగ్య సమస్యను గుర్తించి అందుకు అనుగుణంగా డాక్టర్ చే చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో నాలుకపై ఉండే తెల్లని పూత తొలగిపోతుంది. అలాగే అనారోగ్య సమస్య కూడా తగ్గుతుంది.

# ఈ సీజన్‌లో రోజూ టొమాటో సూప్‌ను తాగడం మరిచిపోకండి.. ఎన్నో లాభాలను పొందవచ్చు..



టొమాటోలను మనం రోజూ తింటూనే ఉంటాం. వీటితో అనేక రకాల కూరలను, వంటకాలను చేస్తుంటారు. చాలా వరకు కూరలు టొమాటోలు లేకుండా పూర్తి కావు. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక శాతం మంది ఉపయోగిస్తున్న కూరగాయల్లో టొమాటోలు ముందు వరుసలో నిలుస్తాయి. టమాటాలను కొందరు నేరుగా పచ్చిగానే తింటుంటారు. ఇంకొందరు రోజూ జ్యూస్ తయారు చేసి తాగుతారు. టొమాటోలలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. అయితే చలికాలంలో టొమాటోలతో సూప్ తయారు చేసి తాగితే ఎన్నో లాభాలు ఉంటాయి. టొమాటో సూప్ మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దీన్ని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు, వైద్యులు సూచిస్తున్నారు. టొమాటోలలో ఉండే అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఈ సీజన్‌లో మనకు ఎంతో మేలు చేస్తాయి. మనల్ని పలు రోగాల నుంచి రక్షిస్తాయి.

## క్యాన్సర్ రాకుండా..

టొమాటోలతో సూప్ తయారు చేసి రోజూ ఉదయం లేదా సాయంత్రం సేవించాలి. దీన్ని వల్ల అనేక లాభాలను పొందవచ్చు. టొమాటోలలో లైకోపీన్ అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన కెరోటినాయిడ్స్ జాబితాకు చెందుతుంది. దీన్ని శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా చెప్పవచ్చు.

సూప్ రూపంలో టొమాటోలను వండడం వల్ల ఇందులో లైకోపీన్ శాతం పెరుగుతుంది. దీంతో మనకు ఇంకా ఎక్కువ మేలు జరుగుతుంది. లైకోపీన్ వల్ల క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా ప్రోస్టేట్, లంగ్స్, జీర్ణాశయ క్యాన్సర్లు రాకుండా ఉంటాయి. లైకోపీన్ వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తుంది.

## ఇరాన్‌లో అస్థిర పరిస్థితులు

- భారత్ హెచ్చరికతో స్వదేశానికి పౌరులు
- రెండు విమానాల్లో పలువురిక రాక

న్యూఢిల్లీ,జనవరి17 (అక్షరం న్యూస్)

ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. నిరసనల కారణంగా ఇప్పటివరకు సుమారు రెండు వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇరాన్‌లోని భారతీయులు జాగ్రత్తగా ఉండాలని, వీలైనంత త్వరగా ఇండియాకు వచ్చేయాలని సూచించింది. శుక్రవారం రాత్రి రెండు కమర్షియల్ విమానాలు భారతీయులతో ఢిల్లీ చేరుకున్నాయి. అయితే.. అవి రెండూ రెగ్యులర్ విమానాలే. భారతీయులను ఇరాన్ నుంచి ఇండియాకు తరలించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన విమానాలు కాదు. ఇక.. భారత ప్రభుత్వం అక్కడి పరిస్థితులను బట్టి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అత్యవసరమైతే తప్ప ఇరాన్‌కు ప్రయాణించవద్దని భారతీయులను హెచ్చరించింది. ఇరాన్ ఎయిర్ స్పేస్ తాత్కాలికంగా మూసివేయడంతో జనవరి 15 నుంచి రెండు దేశాల మధ్య పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఇప్పుడిప్పుడే ఎయిర్ స్పేస్ పరిస్థితులు సాధారణ స్థితిలోకి వస్తున్నాయి. దీంతో భారతీయులు అక్కడి నుంచి ఇండియాకు వచ్చేస్తున్నారు. విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం తమకు ఎంతో సాయం చేసిందని అంటున్నారు. శుక్రవారం రాత్రి ఇండియాకు చేరుకున్న ఓ ఎంబీబీఎస్ విద్యార్థిని మీడియాతో మాట్లాడుతూ.. 'నేను నిరసనల గురించి విన్నాను. కానీ, నేరుగా చూడలేదు. అక్కడ ఇంటర్‌నెట్ కూడా లేదు' అని చెప్పుకొచ్చారు. మరో వ్యక్తి స్పందిస్తూ.. 'మేము బయటకు వెళ్లినపుడు నిరసనకారులు కారుకు అడ్డంగా వచ్చారు. కొంచెం ఇబ్బంది పెట్టారు. అక్కడ ఇంటర్‌నెట్ కూడా లేదు. ఆ కారణంతో ఇండియాలోని మా కుటుంబాలకు విషయం చెప్పలేకపోయాం. ఆఖరికి ఇండియన్ ఎంబసీని కూడా సంప్రదించలేకపోయాం' అని వాపోయారు. ఓ ఇంజనీర్ మాట్లాడుతూ.. 'ఇప్పుడిప్పుడే పరిస్థితులు చక్కబడుతున్నాయి. నెట్‌వర్క్ సమస్యలు ఉన్నాయి' అని అన్నారు.

## బృహన్ ముంబైలో బిజెపి కూటమి గెలుపు

**ఉద్ధవ్ థాక్రేకు ప్రజలు గుణపాఠం చెప్పారు**

**నటి, ఎంపి కంగనా రనౌత్ వ్యాఖ్యలు**



ముంబై,జనవరి17 (అక్షరం న్యూస్)

బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్‌లో దాదాపు 25 ఏళ్ల తర్వాత ఉమ్మడి శివసేన ఆధిపత్యానికి గండిగొట్టి బీజేపీ, శివసేన మహాయుతి కూటమి ఘన విజయం సాధించడంపై బీజేపీ ఎంపీ, నటి కంగనా రనౌత్ సంతోషం వ్యక్తం చేశారు. ఇది తమ అందరికీ గొప్ప విజయమని అన్నారు. బీఎంసీ ఎన్నికల్లో సాధించిన చారిత్రక విజయానికి ప్రధాని నరేంద్ర మోదీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, పార్టీ నేతలు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారామె. ఇదే సమయంలో గతంలో ముంబైలోని తన ఆఫీసు కూల్చివేత ఘటనను గుర్తు చేసుకుంటూ ఉద్ధవ్ థాక్రే పార్టీపై విమర్శలు గుప్పించారు. గతంలో నన్ను వేధించిన వారిని, నా ఇంటిని కూల్చేసిన వారిని, మహారాష్ట్ర నుంచి వెళ్లిపోవాలని బెదిరించిన వారిని ఇప్పుడు రాష్ట్రమే వదిలేసింది. మహిళా విద్వేషులు, బంధుప్రీతి మాఫియాకు ప్రజలు సరైన చోటు చూపించారు' అని కంగనా రనౌత్ విమర్శించారు. బాంద్రాలోని కంగనా రనౌత్ కార్యాలయంపై కొంత భాగాన్ని 2020లో బీఎంసీ అధికారులు నిబంధనల పేరుతో కూల్చేశారు. దీనిపై ముంబై కోర్టును కంగన ఆశ్రయించడంతో బీఎంసీ చర్యను కోర్టు తప్పుపట్టింది. కూల్చివేతలను ఆపాలని, ఆమెకు జరిగిన నష్టాన్ని పూడ్చాలని ఆదేశించింది. మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 2,869 స్థానాలకు గానూ 1,372 స్థానాలను బీజేపీ సారథ్యంలోని మహాయుతి గెలుచుకుంది. బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్‌నూ కైవసం చేసుకుంది. బీఎంసీలోని 227 వార్డులకు మెజారిటీ మార్క్ 114 కాగా.. బీజేపీ-శివసేన కూటమి మెజారిటీ మార్కును దక్కించుకుంది.

## యూపిలో అనూహ్య ఘటన..పట్టుకున్న పాముతో వ్యక్తి సయ్యాటలు

**కసితీరా కాటేయడంతో యమలోకానికి పయనం**

లక్నో,జనవరి( 17(అక్షరం న్యూస్)

పాముతో చెలగాం ఆడిన ఓ వ్యక్తి ఏకంగా ప్రాణ్యాలు కోల్పోయాడు. ఉత్తరప్రదేశ్‌లో ఈ ఘటన జరిగింది. ఓ వ్యక్తి నాగు పామును చేతుల్లోకి తీసుకుని అతి చేశాడు. దాన్ని అటూ ఇటూ తిప్పుతూ జనం ముందు ఫోజులు కొట్టాడు. విష సర్పంతో ఆటలు.. ఏకంగా అతడి ప్రాణాలు తీసేశాయి. మూడుసార్లు అతణ్ని నాగుపాము కాటేయడంతో ఆస్పత్రికి తీసుకెళ్లేలోపే చనిపోయాడు. ఈ సంఘటన ఉత్తర్ ప్రదేశ్‌లో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే.. రామ్‌పూర్‌కు చెందిన 50 ఏళ్ల రాజ్ సింగ్‌కు పొలాల దగ్గర ఓ నాగుపాము కనిపించింది. సుమారు ఆరు అడుగులు ఉన్న ఆ పామును అతడు ఏ మాత్రం భయపడకుండా పట్టుకున్నాడు. అలా పట్టుకుని.. దానితో ఆటలు ఆడటం మొదలెట్టాడు. అటూ ఇటూ తిప్పుతూ సయ్యాట ఆడాడు. తర్వాత రోడ్డు మీదకు వచ్చి మరింత దానితో గేమ్స్ ఆడాడు. పామును మెడలో వేసుకుని ఫోజులు కొడుతూ తిరిగాడు. పామును పట్టుకుని తిరుగుతున్న అతడ్ని చూసి జనం భయపడిపోయారు. అతడు దగ్గరకు వస్తుంటే దూరంగా పరుగులు తీశారు. కొంతమంది అతడికి హితవు పలికారు. పామును వదిలిపెట్టమని, లేదంటే చచ్చిపోతావని హెచ్చరించారు. అయినా కూడా రాజ్ సింగ్ వారి మాటలు పట్టించుకోలేదు. పామును చాలా ఇబ్బందిపెట్టేలా ప్రవర్తించాడు. సహనం నశించిన పాము మూడుసార్లు అతడ్ని కరిచింది. పాము కాట్ల కారణంగా అతడి పరిస్థితి విషమించింది. కొద్దిసేపటికే ఆపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. స్థానికులు అతడిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. రాజ్ సింగ్‌ను పరీక్షించిన వైద్యులు.. అప్పటికే చనిపోయినట్లు ధ్రువీకరించారు. ప్రస్తుతం రాజ్ సింగ్ పాముతో అతి చేసిన దృశ్యాల తాలూకా వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# అనేక దేశాల్లో అస్థిరతలకు కుట్రలు

హైదరాబాద్,జనవరి17 (అక్షరం న్యూస్)

ప్రపంచంపై పెత్తనం సాగించాలన్న ట్రంప్ రాజ్యకాంక్ష కారణంగా అనేక దేశాల్లో అస్థిరత నెలకొంటోంది. అయితే సుంకాలు లేదంటే బెదరింపులు..మరీ అయితే దాడులు అన్న మంత్రాన్ని ఎంచుకున్న ట్రంప్ రంపం కోతలు పెడుతున్నారు. అనేక దేశాలు ఇప్పుడు ట్రంప్ గుప్పిట్లో ఇరుక్కున్నాయి. పైకి తీయగా మాట్లాడుతూ..తన ధృతరాష్ట్ర కౌగిలిని బిగిస్తున్నారు. వెనిజులా తరవాత ఇరాన్‌లో అదే తరహా సన్నాహాలకు దిగినా ఎందుకనో వెనకడుగు వేశారు. అమెరికా సిఐఎ ఇప్పుడు ప్రపంచంలో చిచ్చు పెట్టే పనిలో ఉంది. శ్రీలంక,బంగ్లాదేశ్,నేపాల్, ఇరాన్, ఇరాక్, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక దేశాల్లో అంతర్గత కలహాలకు ఆజ్యం పోస్తోంది. భారత్‌ను దెబ్బతీసేందుకు నానారకాల గడ్డీ కరిచింది. సిఐఎ గుప్పిట తెలియ కుండానే పడ్డ ఎందరో తమ దేశంలో అస్థిరతకు కారణం అవుతున్నారు. అందులో భారత్‌లోని కొందరు నేతలు కూడా ఉన్నా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు. ఎందుకంటే కొంతకాలంగా భారత్‌లో అస్థిరతకు అనేక రకాల ప్రయత్నాలు సాగాయి. మణిపూర్ అల్లర్లు, రైతుల ఆందోళనలు, సర్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు, సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, బంగ్లాను ఎగదోయడం, పాక్‌కు పాలుపోసి పెంచడం వంటివన్నీ భారత్‌లో అస్థిరతకు కారణాలుగా చూడాలి. తాజాగా ఇరాన్‌లో సాగుతున్న ఆందోళనలను అమెరికా ఎగదోస్తోంది. అక్కడి ప్రజల్లో విషం నిండానికి ప్రయత్నం చేస్తోంది. అయితే ఇరాన్‌పై సైనిక చర్య తప్పదంటూ ఇటీవల వరుస హెచ్చరికలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి వెనక్కి తగ్గినట్టే కనిపిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు చేపట్టిన నిరసనకారుల అణచివేత విషయంలో టెహ్రాన్ మొత్తబడినట్లు కనిపిస్తోందని పేర్కొన్న ఆయన.. సమీప భవిష్యత్తులో ఆ దేశంపై దాడి చేయబోమన్న సంకేతాలిచ్చారు. దనీఇకి కూడా కారణం లేకపోలేదు. ఇరాన్‌పై దాడులకు దిగితే ఆ దేశంలో అనిశ్చితి మరింత పెరిగే ముప్పుండటంతో పాటు అది దీర్ఘకాలిక యుద్ధంగా పరిణమించే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు వచ్చాయి. అలాగే ప్రాంతీయంగా తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తే అవకాశాలు ఉండటం క ఊడా అమెరికా గమనించి ఉంటుంది. పరిమిత స్థాయి సైనిక చర్యతో ఆగిపోకుండా దీర్ఘకాలం పాటు దాడులు కొనసాగించక తప్పని పరిస్థితులు నెలకొంటే కొత్త తలనొప్పులు రావచ్చని ట్రంప్‌కు సలహాలు అందాయని అంటున్నారు. అందుకే సైనిక చర్యపై ట్రంప్ నిర్ణయం మార్పునకు కారణమైనట్లు తెలుస్తోంది. నిరసనకారులపై ఉక్కుపాదం మోపితే ఇరాన్




భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ట్రంప్ పదేపదే హెచ్చరించాక కొంత తగ్గారని గమనించాలి. 24 గంటల్లోనే టెహ్రాన్‌పై వాషింగ్టన్ సైనిక చర్యకు దిగడం ఖాయమనీ అంతా అనుకున్నారు. పశ్చిమాసియాలోని పలు వైమానిక స్థావరాల నుంచి అమెరికా హడావుడిగా తన బలగాలను కొంతమేర ఉపసంహరించుకోవడంతో సైనిక చర్య తప్పదన్న వార్తలకు బలాన్నిచ్చాయి. అయితే ట్రంప్ కొంత తెలివిని ప్రదర్శించారనే అనుకోవాలి. అందుకే ప్రస్తుతానికి సైనిక చర్య ప్రయత్నాలు నిలిచిపోయినట్టే కనిపిస్తున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో చురుగ్గా పాల్గొన్న ఎర్ఫాన్ సొల్తానీ అనే 26 ఏళ్ల యువకుడికి ఈ నెల 14న మరణశిక్ష అమలు చేయాలని ఇరాన్ తొలుత భావించింది. కానీ చివరి నిమిషాల్లో ఆ శిక్ష అమలును నిలిపివేసింది. సైనిక చర్యపై ట్రంప్ వెనక్కి తగ్గడానికి ఇది బాగా ఉపయోగపడిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇరాన్‌పై దాడుల విషయంలో ట్రంప్ వెనక్కు తగ్గడానికి ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు కూడా ఓ ప్రధాన కారణమని తెలుస్తోంది. ఇరాన్ అంత తేలికగా తలొగ్గబోదని ట్రంప్‌నకు నెతన్యాహు హితబోధ చ ఏసి ఉంటారని కూడా అంటున్నారు. గతంలో టెహ్రాన్‌పై సైనిక చర్యను కోరిన నెతన్యాహుయే ఇప్పుడు దాడులు వద్దని స్వయంగా చెప్పడం ట్రంప్‌ను పునరాలోచనలో పడేసి ఉంటుందన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. గల్ఫ్‌లో అమెరికా మిత్రదేశాలైన సౌదీ అరేబియా, ఖతార్, ఒమన్ వంటి దేశాలతో పాటు ఈజిప్ట కూడా సైనిక చర్య నివారణకు ట్రంప్‌తో ముమ్మరంగా దౌత్య ప్రయత్నాలు చేశాయి. ఇరాన్‌పై దాడులు ప్రాంతీయంగా యుద్ధమేఘాలకు కారణమవుతాయని, దానివల్ల అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కుదుపులకు లోనవుతుందని సూచించాయి. అయితే ఇరాన్‌లో నిరసనకారులపై హత్యాకాండను ఆపడమే తన ప్రాథమిక లక్ష్యమని ఆయా దేశాల అధికారులతో ట్రంప్ తెలిపారు. టెహ్రాన్ ఆ దిశగా సంకేతాలిస్తే సైనిక చర్యకు దిగబోనని స్పష్టం చేశారు. ఆపై కొన్ని గంటలకే ఎర్ఫాన్ సొల్తానీ మరణశిక్షను టెహ్రాన్ నిలిపివేయడం, 'ఇది శుభవార్త.. ఇదే కొనసాగుతుందని ఆశిస్తున్నా' అంటూ అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యలు చేయడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. నిరసనకారుల మరణశిక్షలను నిలిపివేసినందుకు ఇరాన్‌కు ట్రంప్ కృతజ్ఞతలు తెలపడం గమనార్హం. ఇదిలావుంటే ఇరాన్ అత్యంత తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఆర్థిక కష్టాలపై ప్రారంభమైన నిరసనలు దేశవ్యాప్తంగా విస్తరించి, సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖామెనీ అధికారానికి నిరంతర సవాలుగా మారింది. హింస పెరుగుతున్న వేళ, ఉరిశిక్షల బెదిరింపులు, దాదాపు సంపూర్ణ ఇంటర్నెట్ నిలిపివేత, అలాగే ముఖ్యంగా అమెరికా వంటి విదేశీ శక్తుల జోక్యం...ఇరాన్ అంతర్గత కలకలిని మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. మానవ హక్కుల సంస్థలు పరిస్థితులు వేగంగా క్షీణిస్తున్నాయని హెచ్చరిస్తున్నాయి. సంపూర్ణ ఇంటర్నెట్ బ్లాక్‌ఔట్ కారణంగా హత్యలు, అరెస్టులపై ఖచ్చితమైన సమాచారం అందడం లేదని తెలుస్తోంది. ఇప్పటికే ఇరాన్‌లోని 31 ప్రావిన్సులన్నింటిలోనూ నిరసనలు చెలరేగాయి. 180కు పైగా నగరాల్లో వందలాది ప్రదర్శనలు నమోదయ్యాయి. ఇటీవలి వారాల్లో కనీసం 850 మంది మరణించారని, 2,300 మందికి పైగా అరెస్టయ్యారని హక్కుల సంఘాలు అంచనా వేస్తున్నాయి. బ్లాక్‌ఔట్ వల్ల కుటుంబాలు పరస్పరం సంబంధాలు కోల్పోయాయి. ఇదంతా జరుగుతుండగానే భద్రతా బలగాలు తమ దమన చర్యలను మరింత కఠినతరం చేశాయి. తాజా నిరసనలకు కారణం ఆర్థిక పతనం ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. ఇరానియన్ రియాల్ చరిత్రలో ఎన్నడూ లేని స్థాయికి పడిపోయింది. ద్రవ్యోల్బణం సుమారు 40 శాతానికి చేరింది. ఆహారం, ఇంధన ధరలు ఆకాశాన్నంటాయి. పెట్రోల్ ధరల పెంపు, చాలా వస్తువులపై సబ్సిడీ మారకపు రేట్ల రద్దు ఇవన్నీ అనేక కుటుంబాలను అంచుల దాకా నెట్టాయి. అయితే నిరసనలు త్వరలోనే ఆర్థిక అంశాలను దాటి, రాజకీయ దమనంపై ఉన్న కోపాన్ని ప్రతిబింబించాయి. నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘర్షణాత్మక ధోరణి అవలంబించారు. నిరసనలు కొనసాగించాలని ఇరానీయులను ప్రోత్సహిస్తూ వచ్చారు. మొత్తంగా ట్రంప్ వెనక్కి తగ్గినా ఇరాన్ తాజా పరిస్తితులు దారికి వస్తాయా అన్నది అనుమానమే. ఛాందసవాద పాలన కారణంగా ప్రజలు నలగి పోతున్నారు. దీనినుంచి బయటపడే మార్గాలను ఇరాన్ ఆలోచించాల్సి ఉంది.

## బంగ్లాలో ఆగని హింస

**మరో హిందూ యువకుడి దారుణ హత్య**

ఢాకా,జనవరి17 బంగ్లాదేశ్‌లో మైనారిటీలే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. తాజాగా మరో హిందువును కారుతో తొక్కించి మరీ దారుణంగా హత్య చేశారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. మీడియా కథనాల ప్రకారం రాజ్‌బరిలోని కరీం ఫిల్లింగ్ స్టేషన్‌లో రిపోన్ సాహా (30) పనిచేస్తున్నాడు. శుక్రవారం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బిఎన్‌పి) రాజ్‌బరి జిల్లా యూనిట్ మాజీ కోశాధికారి అబుల్ హషేమ్ పెట్రోల్ కోసం వచ్చాడు. పెట్రోల్ కొట్టించుకున్నాక డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించాడు. రిపోన్ డబ్బు ఇవ్వాల్సిందిగా హషేమ్‌ను అడగ్గా అతడిపైకి కారుతో దూసుకెళ్లాడు. కారు తనపై నుంచి వెళ్లడంతో తీవ్రగాయాల పాలైన రిపోన్ మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అబుల్ హషేమ్‌ను, అతడి కారు డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మంత్రి వివేక్ ఒంటెద్దు పోకడలు

**పార్టీకి రాజీనామా చేసిన కాంగ్రెస్ నేత**

మంచిర్యాల,జనవరి17 మున్సిపల్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు ఉమ్మడి జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి పార్టీలో ఒంటెద్దు పోకడలు, ఏకపక్ష నిర్ణయాలు, నియంత పరిపాలన తీవ్రంగా కలిచి వేసిందని పేర్కొంటూ కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. త్వరలో తాను అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు రాజిరెడ్డి ప్రకటించారు.ఈ సందర్భంగా రాజీనామాకు గల కారణాలను లేఖ ద్వారా వివరించారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, చెన్నూర్ మేనిఫెస్టోకు ఆకర్షితుడినై గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ , స్థానిక శాసన సభ్యుడు గడ్డం వివేక్ విజయానికి విశేష కృషి చేశానని తెలిపారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీలో ఏ ఒక్క హామీని నెరవేర్చ లేదని ఆరోపించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ హామీలపై ప్రజల్లో తీవ్రమైన ప్రతికూల పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు.మంత్రి వివేక్ చెన్నూరు నియోజకవర్గానికి ప్రత్యేకంగా రూపొందించిన మేనిఫెస్టోలో ఒక్క హామీని నెరవేర్చ లేదని దుయ్యబట్టారు. దీనికి తోటు నియోజకవర్గంలో 45 వేల మంది యువకులకు ఉద్యోగాలు, మైనింగ్ ఇన్స్టిట్యూట్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, అగ్రిరీసెర్చ్ సెంటర్, అగ్రికల్చర్ మినీ యూనివర్సిటీ, కరకట్టల నిర్మాణం హామీ ముందడుగు పడలేదని వెల్లడించారు.ఎమ్మెల్యే వివేక్‌పై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత, వివేక్ విడుదల చేసి మోసపూరిత మేనిఫెస్టోతో ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోవడంతోనే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు.

## తిరుగు ప్రయాణంలో జనం

**రద్దీ తట్టుకునేలా ట్రాఫిక్ మళ్లింపు**

నల్లగొండ,జనవరి17 సంక్రాంతి రద్దీ నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. పండగ అనంతరం ఏపీ నుంచి హైదరాబాద్ వచ్చే వాహనాలను దారి మళ్లిస్తున్నారు. ఎన్‌హెచ్-65 విస్తరణ పనుల దృష్ట్యా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. చిట్యాల, పెద్దకాపర్తి, కొర్లపహాడ్, పంతంగి టోల్‌ప్లాజాల వద్ద ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశాలు ఉండటంతో.. పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాలు సూచించారు. గుంటూరు నుంచి హైదరాబాద్ వచ్చే వాహనాలను దారి మళ్లిస్తున్నారు. గుంటూరు-మిర్యాలగూడ- హాలియా- చింతపల్లి- మాల్ మీదుగా హైదరాబాద్‌కు వాహనాల మళ్లింపు చేపట్టారు. మాచర్ల- సాగర్- పెద్దవూర- చింతపల్లి- మాల్ మీదుగా వాహనాలను దారి మళ్లిస్తున్నారు. విజయవాడ నుంచి వచ్చే భారీ వాహనాలు కోదాడ- మాల్ మీదుగా హైదరాబాద్‌కు మళ్లిస్తున్నారు. ఎన్‌హెచ్-65పై ట్రాఫిక్ జామ్ ఏర్పడితే చిట్యాల నుంచి భువనగిరి మీదుగా వాహనాలను దారిమళ్లించనున్నారు. డ్రోన్ కెమెరాలు, సీసీ టీవీలతో ట్రాఫిక్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

## వైకాపా హయాంలో వైశ్యుల అభివృద్ది శూన్యం: రాకేశ

అమరావతి,జనవరి17 : ఈనెల 20న కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్ కోరారు. జీవో నంబర్ 15తో అమ్మవారి ఆత్మార్పణ కార్యక్రమం ప్రభుత్వ అధికారిక కార్యక్రమమైందని తెలిపారు. వైకాపా హయాంలో దేవాదాయశాఖ మంత్రిగా పనిచేసిన వెల్లంపల్లి.. వైశ్యులకు, కన్యకాపరమేశ్వరి ఆలయాలకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో 20న అధికారిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పొట్టిశ్రీరాములు 58 రోజుల దీక్షకు ప్రతీకగా మార్చి 16న అమరావతిలో 58 అడుగుల విగ్రహావిష్కరణ చేయనున్నట్లు డూండి రాకేష్ వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు పెద్దపీట వేస్తోందన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండను .. వాసవీ పెనుగొండగా పేరుమార్పు చేయడం ఆనందదాయకమన్నారు.

## ములుగు వార్డుల రిజర్వేషన్లు ఖరారు

ములుగు,జనవరి17 ములుగు మున్సిపాలిటీలో వార్డులకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన రాజకీయ పార్టీల సమక్షంలో కలెక్టర్ దివాకర్ టీఎస్ రిజర్వేషన్లను వెల్లడించారు. వార్డుల వారీగా రిజర్వేషన్లు..

ఎస్టీ: 1వ వార్డు(మహిళ), 20వ వార్డు (జనరల్)

ఎస్సీ: 2వ వార్డు (మహిళ), 5వ వార్డు(జనరల్), 13వ వార్డు (జనరల్)

బీసీ: 11వ వార్డు (జనరల్), 15వ వార్డు (మహిళ ), 17వ వార్డు (జనరల్), 18వ వార్డు (మహిళ), 6వ వార్డు (జనరల్)

ఇతరులు: 3వ వార్డు (మహిళ ), 4వ వార్డు (మహిళ), 7వ వార్డు (జనరల్), 8వ వార్డు (మహిళ), 9వ వార్డు (మహిళ), 10వ వార్డు (మహిళ), 12వ వార్డు (జనరల్), 14వ వార్డు (మహిళ ), 16వ వార్డు (జనరల్ ), 19వ వార్డు (జనరల్)కు రిజర్వేషన్ అయ్యాయి.

# యుఫోరియా అందరికీ కనెక్ట్ అవుతుంది

**ట్రైలర్ విడుదలలో దర్శకుడు గుణశేఖర్**




'యుఫోరియా'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు దర్శకుడు గుణశేఖర్. ఆయన దర్శకత్వంలో భూమిక, సారా అర్జున్, గౌతమ్ వాసుదేవ్ మేనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రమిది . ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా గుణ శేఖర్ మాట్లాడుతూ ఈ సినిమా అందరినీ ఆలోచింపచేస్తుందన్నారు. యుఫోరియా'కు ప్రతి కుటుంబంలో ఒకరు కనెక్ట్ అవుతారు. కొత్త వాళ్లతో ఈ సినిమా చేయాలని 6 నెలలు ఆడిషన్స్ చేశాం. 20 మంది కొత్తవారిని తీసుకున్నాం. టీనేజ్ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన వయసు. ఈ సినిమాలోని ప్రధాన పాత్రల్లో నటించినవారు అందరూ టీనేజ్ వాళ్లే. కథ వింటున్నప్పుడే సారా అర్జున్ అయితే బాగుంటుందని నిర్మాత నీలిమ చెప్పింది. సారా అర్జున్ నటిస్తేనే ఈ సినిమా తీద్దాం లేదంటే ఆపేద్దాం అని ఆమెతో చెప్పా. రేపు సినిమా చూశాక కూడా అందరూ ఇదే అంటారు. అంత గొప్పగా నటించింది. ఈ అమ్మాయి వయసు 17 ఏళ్లు అయినా.. చాలా ఉన్నతంగా ఆలోచిస్తుంది. ఈ రోజుల్లో ఇలాంటి కథ కచ్చితంగా ప్రేక్షకుల చెప్పాలి అని వెంటనే ఓకే చేసేసిందని అన్నారు. ఇందులో ఎంతో కీలకమైన మరో పాత్ర వింధ్య.. ఈ పాత్ర కోసం భూమికని తీసుకుందాం అని నీలిమ చెప్పగానే వద్దు అన్నాను. ఎందుకంటే భూమికను తల్లి పాత్రలో చూడడం నాకు ఇష్టం లేదు. తను ఎప్పటికీ నాకు ఒక్కడు'లో స్వప్నగానే కనిపిస్తుంది. కానీ, ఆమె అయితేనే ఈ పాత్రకు న్యాయం చేస్తుందనిపించింది. వెళ్లి అడగ్గానే కొడుతుందేమో అనుకున్నా.. స్క్రిప్ట్ చదివి ఓకే చేసింది. కొందరు నటీమణులు కేవలం గ్లామర్ పాత్రలే చేస్తామంటున్నారు. భూమిక ఈ సినిమాలో 17 ఏళ్ల అబ్బాయికి అమ్మగా నటించి వాటిని బ్రేక్ చేసింది. 'యుఫోరియా' రిలీజ్ అయిన తర్వాత ఆమె కచ్చితంగా ప్రశంసలు అందుకుంటుంది. అంటూ గుణశేఖర్ ప్రశంసలు కురిపించారు.

# చేతులు మారిన మద్రాస్ ఎన్టీఆర్ ఇల్లు

**కొత్తగా తీర్చిదిద్దుతున్న చదలవాడ సోదరులు**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నటుడు, దివంగత ఎన్.టి.రామారావు నివసించిన చెన్నైలోని ఇల్లు నందమూరి సోదరుల నుంచి చదలవాడ సోఓదరుల చేతుల్లోకి వెళ్లింది. దానిని అమ్మేయడంతో ఇప్పుడు వారు పూర్వపుశోభ తీసుకొచ్చే దిశగా పునరుద్ధరణ పనులు చేపట్టారు. జరుగుతున్నాయి. ఇవి పూర్తయిన తర్వాత ప్రజలు సందర్శించడానికి అనుమతించనున్నారు. నేడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన ఇంటికి సంబంధించిన వివరాలు వెల్లడయ్యాయి. చెన్నై త్యాగరాయనగర్‌లోని బజుల్లా రోడ్డులో సుమారు వెయ్యి గజాల విస్తీర్ణంలో ఉన్న ఇంటిని 1953లో ఎన్టీఆర్ తన సతీమణి బసవతారకం పేరిట కొనుగోలు చేశారు. ఈ ఇల్లు ఆయనకు ఎంతో కలిసి వచ్చిందని చెబుతారు. కొన్నేళ్లకు కళా విహీనంగా మారిన ఆ ఇంటికి పూర్వపు వైభవం తీసుకొచ్చేందుకు పలువురు అభిమానులు ప్రయత్నించినా సుమారు 30 మంది వారసులు ఉండటంతో ఆ ప్రయత్నాలు కొలిక్కిరాలేదు. ప్రస్తుతం ఆ



ఇంటిని తాము కొనుగోలు చేసినట్లు నందమూరి కుటుంబానికి సన్నిహితులు, బంధువులైన చదలవాడ సోదరులు తిరుపతిరావు, శ్రీనివాసరావు వెల్లడించారు. ఆ ఇంటికి మరమ్మతు పనులు ప్రారంభించారు. నిర్మాణశైలిని మార్చకుండా తీర్చిదిద్దుతున్నారు. ఇంటి ముందు ఉన్న ఫ్లైవర్ పైనుంచి వెళ్లేవారు చూసినా కనిపించేలా ఇంటి ప్రధాన ద్వారం పైన 'శ్రీకృష్ణపాండవీయం' చిత్రంలో సుయోధనుడి పాత్రలో కనిపించిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ప్రజలు ఎన్టీఆర్ ఇంటిని చూసి ఆనందించేలా ఈ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇటీవల చదలవాడ శ్రీనివాసరావు వెల్లడించారు. ఎన్టీఆర్ నివాసం అప్పట్లో అభిమానులతో కళకళలాడేది. పలువురు అభిమానులు మద్రాస్‌కు చేరుకుని తమ అభిమాన నటుడు ఎన్టీఆర్‌ను కనులారా చూసి ఆనందించేవారు. తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్‌కు తరలడం, ఎన్టీఆర్ కుటుంబం చెన్నైను వీడటం వంటి కారణాలతో ఆ ఇంటిని పట్టించుకునేవారు లేకపోయారు.

# హిట్టు కొట్టి చూపించా

**వచ్చే సంక్రాంతికి మళ్లీ వస్తా: శర్వానంద్**



'నారీ నారీ నడుమ మురారి'తో చెప్పి మరీ హిట్టు కొట్టాన'ని కథానాయకుడు శర్వానంద్ అన్నారు. ఈ కథ విన్న తొలిరోజు నుంచే ఇది తనకెంతో నమ్మకాన్ని కలిగించిందని.. ఈ సినిమా ఎప్పుడు విడుదల చేసినా తప్పకుండా బ్లాక్‌బస్టర్ అవుతుందని ముందే ఊహించానని.. ఇప్పుడా నమ్మకం నిజమైనందుకు ఆనందంగా ఉందని తెలిపారు. శర్వా హీరోగా నటించిన ఈ సినిమాని రామ్ అబ్బరాజు తెరకెక్కించారు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించారు. సంయుక్తా మేనన్, సాక్షి వైద్య కథానాయికలు. నరేశ్, సంపత్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఇటీవల విడుదలైన నేపథ్యంలో హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. నిర్మాత దిల్‌రాజు, దర్శకుడు శ్రీను వైట్ల అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో శర్వానంద్ మాట్లాడుతూ.. 'ఇది నాకు చాలా ఎమోషనల్ మూమెంట్. హిట్ కొడతానని చెప్పి మరీ కొట్టాను. సంక్రాంతికి రావాలన్న నా కల నెరవేర్చినందుకు నిర్మాత అనిల్‌కు ధన్యవాదాలు. నేను చాలా రోజులుగా హిట్ కోసం ఎదురు చూస్తున్నా. నాకు ఆ హిట్ ఇచ్చిన దర్శకుడు రామ్ అబ్బరాజుకు కృతజ్ఞతలు. ఈ చిత్రానికి మరో హీరో నరేశ్. మా నాన్న పాత్ర పోషించారు. సినిమా చూసిన వాళ్లంతా 'చాలా రోజుల తర్వాత ఇంతలా నవ్వుకున్నామ'ని చెప్తుంటే ఆనందంగా అనిపించింది. నేనెప్పుడు సంక్రాంతికి వచ్చినా అన్ని సినిమాలు ఆడతాయి. అందుకే ఇకపై ప్రతి సంక్రాంతికి నాకోసం ఒక స్లాట్ పక్కన పెట్టండి ..వచ్చే సంక్రాంతికి మళ్లీ వస్తా. శ్రీను వైట్ల దర్శకత్వంలో మైత్రీ మూవీస్ నిర్మించనున్న నా తదుపరి సినిమా పండక్కే వస్తుందని అన్నారు. పండగ చివర్లో రావడం వల్ల ఎక్కువ థియేటర్లు ఇవ్వలేకపోయాం. కానీ, వచ్చే వారం నుంచి స్క్రీన్స్ పెరగబోతున్నాయి. ఇది చాలా పెద్ద హిట్ కొట్టబోతుందని అన్నారు నిర్మాత దిల్‌రాజు.

# మరో భిన్నమైన కథతో ధనుష్..కర మూవీ




రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు పరిమితం కాకుండా, ఎప్పటికప్పుడు కొత్త కథలు, విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్న తమిళ స్టార్ ధనుష్ మరోసారి వార్తల్లో నిలిచారు. కథల ఎంపిక లో తనకంటూ ప్రత్యేకమైన స్టైల్‌ను కొనసాగిస్తున్న ధనుష్, గత ఏడాది మూడు భాషల్లో సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పించాడు. గత ఏడాది తెలుగులో 'కుబేరా', తమిళంలో 'ఇడ్లీ కడాయ్', హిందీలో 'తేరే ఇష్క్ మేన్' చిత్రాల్లో నటించిన ధనుష్, ఈ మూడింటిలో 'ఇడ్లీ కడాయ్' మినహా మిగిలిన రెండు సినిమాలతో బ్లాక్‌బస్టర్ విజయాలను అందుకున్నాడు. ఈ విజయాలతో మరోసారి తన మార్కెట్‌ను మరింత పెంచుకున్న ఈ హీరో, ఇప్పుడు మరో సరికొత్త పాత్రతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఆ సినిమానే 'కర'. 'పోర్ తోజిల్' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు విఘ్నేష్ రాజా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని తాజాగా సంక్రాంతి కానుకగా మేకర్స్ టైటిల్‌తో పాటు టీజర్‌ను విడుదల చేశారు. విడుదలైన టీజర్ ఒక్కసారిగా సినిమాపై అంచనాలను భారీగా పెంచింది. రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ధనుష్ ఇప్పటివరకు చేయని కొత్త రోల్‌లో కనిపించనున్నాడని టీజర్ చూస్తే స్పష్టంగా అర్థమవుతోంది. మట్టి వాసనతో కూడిన కథనం, పవర్‌ఫుల్ ప్రెజెన్స్‌తో ధనుష్ కనిపించిన తీరు అభిమానులను ఆకట్టుకుంటోంది. కథ, పాత్ర పరంగా ఈ సినిమా పూర్తిగా భిన్నంగా ఉండబోతోందనే సంకేతాలు టీజర్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి.




# మన శంకరవరప్రసాద్ గారు రూ.226 కోట్లకు పైగా గ్రాస్ వసూలు

టాలీవుడ్‌లో సంక్రాంతి సీజన్‌ను పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకున్న సినిమాగా 'మన శంకర వరప్రసాద్ గారు' నిలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, విజయవంతమైన దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందించిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ పండగకు విడుదలై థియేటర్లలో జోరుగా సాగుతోంది. ప్రమోషన్ల దశ నుంచే భారీ అంచనాలు ఏర్పడగా, విడుదల తర్వాత ఆ అంచనాలను వసూళ్ల రూపంలో నిజం చేస్తోంది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో థియేటర్లకు తరలిరావడంతో అన్ని ప్రాంతాల్లోనూ షోలు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. వీకెండ్ కావడంతో కలెక్షన్లు మరింత ఊపందుకున్నాయి. ఆన్‌లైన్ టికెట్ బుకింగ్‌లోనూ ఈ సినిమానే ముందంజలో ఉంది. బుక్‌మైషో వేదికగా ఇప్పటివరకు దాదాపు 2.5 మిలియన్ల టికెట్లు అమ్ముడవడం ఈ సినిమాపై ఉన్న క్రేజ్‌కు నిదర్శనం.ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమా తొలి రోజే భారీ ఓపెనింగ్‌ను నమోదు చేసింది. ఆ తర్వాత రోజురోజుకీ వసూళు పెరుగుతూ మూడో రోజుకు రూ.150 కోట్ల గ్రాస్ మార్క్‌ను, నాలుగో రోజుకు రూ.200 కోట్ల క్లబ్‌ను దాటింది. తాజాగా ఐదు రోజుల కలెక్షన్లను మేకర్స్ అధికారికంగా ప్రకటించగా, ప్రపంచవ్యాప్తంగా రూ.226 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు వెల్లడించారు. ఇది ఒక ప్రాంతీయ సినిమాకు ఆల్‌టైమ్ రికార్డు అని పేర్కొంటూ స్పెషల్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో విడుదల చేశారు.నిర్మాతల ప్రకటనలో 'ప్రతి మార్కెట్‌లో 'మన శంకర వరప్రసాద్ గారు' డామినేషన్ కొనసాగుతోంది. మెగా సంక్రాంతి బ్లాక్‌బస్టర్‌గా ఈ చిత్రం ఐదు రోజుల్లోనే రూ.226 కోట్లకు పైగా గ్రాస్ సాధించింది. ఇది రీజినల్ సినిమా చరిత్రలో అరుదైన ఘట్టం' అని పేర్కొన్నారు.

# కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ సమస్యల పై డిజిఎంకు మెమరాండం ఇచ్చిన ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మరియు నాయకులు.

భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / జనవరి 17/ అక్షరం న్యూస్ -:

ది. 17/01/2026 శనివారం రోజున కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఆధ్వర్యంలో ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాషా అధ్యక్షతన ఉద్యోగులందరి సమక్షాన వర్క్ షాప్ సమస్యలపై డీ.జీ.ఎం. జె. క్రిస్టఫర్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది, ముఖ్యంగా వర్క్ షాప్ నందు టెక్నీషియన్స్ రిటైర్మెంట్, అయినందున ఎలక్ట్రిషన్ మరియు ఫిట్టర్స్ లను త్వరగా ఫుల్ ఫిల్ చేయాలని,వర్క్ షాప్ నందు పంపు సెక్షన్ మరియు ఫ్యాబ్రికేషన్ సెక్షన్ నందు ప్లేడే లు పెంచే విధంగా చూడాలని,వర్క్ షాప్ నందు ఉద్యోగుల కు సంబంధిం చిన ప్రమోషన్ మరియు ఇంక్రిమెంట్స్ మరియు స్టోర్స్ సంబంధించిన వర్క్ చేయడానికి ఇద్దరు క్లర్క్ లను భర్తీ చేయాలని, వర్క్ షాప్ నందు టి, టిఫిన్, ఉద్యోగులకు సంబంధించిన క్యాంటీన్ హాల్ను త్వరగ కట్టే విధంగా ఏర్పాటు చేయాలని వర్క్ షాప్ నుండి ఉత్తమ ఉద్యోగి అవార్డు ప్రతి సంవత్స రం ఇచ్చే విధంగా పై అధికారులతో మాట్లాడి వర్క్ షాప్ ఉద్యోగికి ఇచ్చే విధంగా చూడాలని,వర్క్ షాప్ నందు టెండల్, మరియు మ్యాన్ పవర్ పెంచే విధంగా ఏర్పాటు చేయాలి,వర్క్ షాప్ ఉద్యోగులకు సీఎం పీఎఫ్ లెక్కల స్లిప్స్ త్వరగా ఇచ్చే విధంగ చూడాలని,వర్క్ షాప్ బ్యాక్ షిఫ్టో చేసే టెక్నీషియన్ మరియు జనరల్ అసిస్టెంట్లకు వామ్



కోట్లు, మరియు రేన్ కోట్లు (ప్యాంట్ షర్ట్)టైపు ఇచ్చే విధంగా చూడాలని , వర్క్ షాప్ నందు ఎం.వి డ్రైవర్లకు ప్రతి సంవత్సరం ఇచ్చే వామ్ కోట్లు చలికాలం అయిపోవడానికి వస్తున్న ఇంతవరకు ఇవ్వడం లేదు త్వరగా ఇచ్చే విధంగా చూడాలని ,వర్క్ షాప్ నందు ప్రతి సారి ఇచ్చే యూనిఫామ్ ను పెద్ద పన్నా క్లాత్ ఇప్పించే ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వర్క్ షాప్ డి.జి.ఎం, కు ఐఎన్టీయూసీ యూనియన్ ద్వారా మెమరాడం ఇవ్వడం జరిగింది, వారు సానుకూలుగా స్పందించి పై అధికారులతో మాట్లాడి ఈ సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్డి యాకువుద్దీన్, బాబు దిన్, బుజ్జ వెంకటస్వామి, గుగులోత్ నరేష్, కే సత్యనారాయణ, టిఆర్ఎస్ రాజు,జడల చంద్రశేఖర్, యేసు రత్నం, వెంకటేశ్వరరావు, ప్రవీణ్,సార సమ్మయ్య, అజ్మీర్ కిషన్, ముజాహిద్ ఖాన్, వై ఈశ్వరరావు, మహమ్మద్ గౌస్, సామ్యూల్ సుధాకర్, శ్రీహరి, శివ జాన్సన్, కాజా పాషా, కిరణ్ కుమార్, కొప్పుల కుమార్, సముద్రాల శ్రీనివాస్, జీవీఎల్ శ్రీనివాస్, పరశురాములు, కస్తూరి రమేష్, సలిగంటి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మదర్స అరబియా ఇందాడుల్ ఉలూమ్ ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరించిన డా. నయీమ్ ఖురేషి

భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ జనవరి 17/ అక్షరం న్యూస్ -:

ఖమ్మం కు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త డా. షైక్ ఖలీల్, డా. షైక్ ఖాదర్ ఆధ్వర్యంలో లో ఖమ్మం మద్రిపేడ బంగ్లా దగ్గర మదర్స అరబియా ఇందాడుల్ ఉలూమ్ రూపొందించిన



2026 ఆంగ్ల సంవత్సర నూతన క్యాలెండరు ను శనివారం ఆవిష్కరించిన రాష్ట్ర మైనారిటీ నాయకులు ఉర్దూ ఘర్ అధ్యక్షులు డా. నయీమ్ ఖురేషి. వారు మాట్లాడుతూ ఈ మదర్స రానున్న కాలంలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించి శుభాకాంక్షలు తెలిపారు... ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మహమ్మద్ రౌఫ్, సీనియర్ జర్నలిస్టు వహాబ్, జుబేద్ ఆలం, ఫైజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



# చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లకు గ్రీన్ సిగ్నల్

### కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం కీలక ప్రకటన

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్యాన్స్?కు కిక్కిచ్చే న్యూస్. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఇంటర్నేషనల్, ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించేందుకు కర్ణాటక రాష్ట్ర క్రికెట్ బోర్డుకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ మేరకు అనుమతి లభించినట్లు కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం శనివారం ప్రకటించింది. ప్రభుత్వం, సంబంధిత అధికారులు సూచించిన నిర్దిష్ట నిబంధనలు, షరతులకు అనుగుణంగానే చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌ల నిర్వహణ ఉంటుందని తెలిపింది. 'ఇంటర్నేషనల్, ఐపీఎల్ మ్యాచ్‌లను నిర్వహించడానికి కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌కు హోం శాఖ, కర్ణాటక ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని ప్రకటించడానికి మేం సంతోషిస్తున్నాం' అని కర్ణాటక రాష్ట్ర క్రికెట్ బోర్డు ఓ ప్రకటనలో పేర్కొంది. దీంతో 2026 ఐపీఎల్?లో ఆర్సీబీ హోం గ్రౌండ్ మ్యాచ్?లు చిన్నస్వామిలోనే నిర్వహించనున్నారు. ఈ వార్తతో ఆర్సీబీ ఫ్యాన్స్?లో జోష్ నిండినట్లైంది.కాగా, 2025 ఐపీఎల్?లో ఆర్సీబీ ఛాంపియన్‌గా నిలవడంతో జూన్ 04న చిన్నస్వామి స్టేడియంలో సక్సెస్ సంబరాలు నిర్వహించారు. ఈ ఈవెంట్?కు ఊహించిన దానికంటే అధికంగా అభిమానులు రావడంతో స్టేడియం బయట తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో ఘటనలో 11 మంది మృతి చెందారు. మరో 50 మందికి పైగా గాయపడ్డారు. దీంతో ఈ ఘటనపై విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జాన్ మైకెల్ డి.కున్హా నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం జ్యుడిషియల్ కమిషన్ వేసింది.చిన్నస్వామి స్టేడియం మ్యాచ్‌ల నిర్వహణకు సురక్షితం కాదని ఈ కమిషన్ తేల్చింది. దీంతో ఆ తర్వాత ఈ స్టేడియంలో నిర్వహించేందుకు షెడ్యూల్ చేసిన అన్ని మ్యాచ్?లను షిఫ్ట్ చేశారు. తర్వాత కర్ణాటక డొమెస్టిక్ మహారాజా ట్రోఫీని కూడా ఆగస్టులో మైసూరుకు తరలించారు. ఆ తర్వాత మహిళల వన్డే వరల్డ్?కప్?లోనూ చిన్నస్వామిలో కొన్ని మ్యాచ్?లు జరగాల్సి ఉండగా, వాటిని వేరే వేదికలకు మార్చారు.


## వెక్కిరించబోయి వికెట్ పారేసుకున్న పాక్ క్రికెటర్

పాకిస్థాన్ క్రికెటర్లకు ఈ మధ్య కాలం అస్సలు కలిసి రావడం లేదు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్ బాష్ లీగ్ నుంచి బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ వరకు ఎక్కడ చూసినా పాక్ ఆటగాళ్లకు అవమానాలే ఎదురవుతున్నాయి. తాజాగా బంగ్లాదేశ్ లీగ్‌లో పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ చేసిన ఓ అత్యుత్సాహం ఇప్పుడు సోషల్ మీడియాలో నవ్వులపాలు చేస్తోంది. బౌలర్‌ను వెక్కిరించబోయి తనే బలికావడమే కాకుండా, ప్రత్యర్థి బౌలర్ చేతిలో ఘోరమైన అవమానాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో రాజ్‌షాహి వారియర్స్ తరపున ఆడుతున్న సాహిబ్జాదా ఫర్హాన్, సిల్హెట్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వింతగా ప్రవర్తించాడు. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో బంగ్లాదేశ్ బౌలర్ రుయెల్ మియా వేసిన బంతిని ఫర్హాన్ డిఫెండ్ చేశాడు. బంతి బౌలర్ దగ్గరకు వెళ్లగానే, ఫర్హాన్ తన చేతిని ముఖం ముందుకు తెచ్చి హాలీవుడ్ రెజ్లర్ జాన్ సీనా స్టైల్లో యు కాంట్ సీ మీ అంటూ బౌలర్‌ను వెక్కిరించాడు. తనేదో తోపు బ్యాటర్ లాగా బౌలర్‌ను కించపరిచేలా ప్రవర్తించడం స్టేడియంలో ఉన్న వారందరినీ ఆశ్చర్యపరిచింది. ఫర్హాన్ చేసిన ఈ వెటకారానికి రుయెల్ మియా సరైన సమాధానం ఇచ్చాడు. మరుసటి బంతికే ఫర్హాన్ భారీ షాట్ కొట్టబోయి షార్ట్ థర్డ్ మ్యాన్ ఫీల్డర్‌కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. కేవలం 12 బంతుల్లో 14 పరుగులు చేసిన ఫర్హాన్, తల పట్టుకుని పెవిలియన్ వైపు నడిచాడు. అయితే ఇక్కడ అసలైన ట్విస్ట్ బౌలర్ సెలబ్రేషన్. వికెట్ తీసిన రుయెల్ మియా, దూకుడుగా ప్రవర్తించకుండా టీమిండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చహల్ ఫేమస్ స్టైల్లో మైదానంలో పడుకుని వింతగా సెలబ్రేట్ చేసుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. కేవలం ఫర్హాన్ మాత్రమే కాదు, ఇతర పాక్ స్టార్లు కూడా విదేశీ లీగ్ లలో విమర్శల పాలవుతున్నారు. బిగ్ బాష్ లీగ్‌లో షాహీన్ అఫ్రిదీ ఒకే ఓవర్‌లో రెండు బీమర్లు వేసి బౌలింగ్ నుంచి నిషేధానికి గురయ్యాడు. అటు మహ్మద్ రిజ్వాన్ నెమ్మదిగా ఆడుతున్నాడని కెప్టెన్ అతడిని రిటైర్డ్ అవుట్ చేయగా, బాబర్ ఆజంకు సింగిల్ ఇచ్చేందుకు స్టీవ్ స్మిత్ నిరాకరించడం పెద్ద దుమారం రేపింది. పాక్ ఆటగాళ్ల ప్రవర్తన, వారి ఆటతీరు చూస్తుంటే.. "తినడం, పడుకోవడం, అవమానపడటం.. మళ్ళీ రిపీట్ చేయడం" అన్నట్లుగా మారిపోయిందని నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు.

# భక్తి పారవశ్యంలో మునిగిపోయిన స్టార్ క్రికెటర్లు



భారత్, న్యూజిలాండ్ మధ్య జరగనున్న నిర్ణయాత్మకమైన మూడో వన్డే కోసం టీమిండియా ఇప్పటికే ఇండోర్ చేరుకుంది. సిరీస్ 1-1 తో సమానంగా ఉండటంతో, గెలుపు గుర్రం ఎక్కాలనే కసితో ఆటగాళ్లు ఉన్నారు. అయితే మైదానంలో చెమటోడ్చడమే కాకుండా, దైవబలం కోసం టీమిండియా స్టార్ ప్లేయర్లు ఇప్పుడు ఆధ్యాత్మిక బాట పట్టారు. ఇండోర్‌కు అతి సమీపంలో ఉన్న ఉజ్జయినిలోని మహాకాళేశ్వర జ్యోతిర్లింగాన్ని విరాట్ కోహ్లీ, కుల్దీప్ యాదవ్ శనివారం తెల్లవారుజామున సందర్శించుకున్నారు. భారత క్రికెట్ జట్టులో ఇప్పుడు ఆధ్యాత్మిక ధోరణి బాగా కనిపిస్తోంది. కీలకమైన మ్యాచ్‌లకు ముందు ఆటగాళ్లు ఉజ్జయిని మహాకాళుడిని దర్శించుకోవడం ఒక ఆనవాయితీగా మారింది. శనివారం తెల్లవారుజామున 4 గంటలకు జరిగే అత్యంత పవిత్రమైన భస్మ హారతిలో విరాట్ కోహ్లీ, స్పిన్నర్ కుల్దీప్



యాదవ్ పాల్గొన్నారు. సుమారు రెండు గంటల పాటు ఆలయ ప్రాంగణంలోనే గడిపిన వీరు, నంది హాల్‌లో కూర్చుని పరమశివుని నామస్మరణలో మునిగిపోయారు. గర్భాలయ చౌకట్ నుంచి స్వామివారిని దర్శించుకుని జలాభిషేకం చేశారు. ఆలయ కమిటీ వారికి స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని బహుకరించింది. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఉజ్జయిని మహాకాళేశ్వరాలయం అత్యంత విశిష్టమైనది. ఇది దక్షిణాభిముఖ జ్యోతిర్లింగం కావడం దీని ప్రత్యేకత. ఇక్కడ జరిగే భస్మ హారతి ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయంలో పూజలు చేస్తే అకాల మృత్యు భయం తొలగిపోతుందని, తలపెట్టిన కార్యాల్లో విజయం సిద్ధిస్తుందని భక్తుల నమ్మకం. అందుకే కేవలం క్రికెటర్లే కాదు, బాలీవుడ్ సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు తమ కెరీర్‌లో కష్టకాలం ఎదురైనప్పుడు లేదా పెద్ద విజయాలు సాధించినప్పుడు ఇక్కడికి వస్తుంటారు. కెఎల్ రాహుల్, గౌతమ్ గంభీర్ కూడా నిన్ననే ఈ ఆలయాన్ని సందర్శించడం విశేషం



## యువరాజ్, లారా నా ఆల్‌టైమ్ ఫేవరేట్ క్రికెటర్లు

### టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ తన ఫేవరేట్ క్రికెటర్ ఎవరో చెప్పాడు. టీమిండియా క్రికెట్ దిగ్గజాలైన సచిన్ టెండూల్కర్, మహేంద్ర సింగ్ ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల పేర్లు కాకుం డా ఇతర పేర్లు చెప్పడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. అంతేకాకుండా ఒకరి పేరు కాకుండా ఈ 14 ఏళ్ల కుర్రాడు ఇద్దరు ఆటగాళ్లు తన ఆల్‌టైమ్ ఫేవరేట్ అని పేర్కొన్నాడు. ఇందులో ఒకరు భారత ఆటగాడు ఉండగా.. మరొకరు విదేశీ ప్లేయర్ ఉన్నాడు. ఐసీసీ అండర్ 19 ప్రపంచకప్ 2026 నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీ ఈ విషయాన్ని వెల్లడించాడు. టోర్నీ నిబంధనల ప్రకారం ప్రతీ ప్లేయర్ తమను తాము పరిచయం చేసుకోవాల్సి ఉంటుంది. తమ బ్యాటింగ్, బౌలింగ్ శైలితో పాటు ఫేవరేట్ క్రికెటర్ల పేర్లు చెప్పాలి. అంతేకాకుండా బ్యాటర్లు అయితే తమ ఫేవరేట్ షాట్, బౌలర్లు అయితే తమ ఫేవరేట్ బాల్ ఏంటో తెలియజేయాలి. ఇందుకు సంబంధించిన వీడియోలను ప్రతీ మ్యాచ్‌అబశ్రీశ్రీలో ప్లే చేస్తుంటారు. బ్యాటింగ్‌కు వచ్చిన తర్వాత బ్యాటర్ల వీడియోలు.. బౌలింగ్ చేస్తున్న బౌలర్ల వీడియోలను చూపిస్తారు. ఈ క్రమంలోనే వైభవ్ సూర్యవంశీ తన ఫేవరేట్ ప్లేయర్ల పేర్లు వెల్లడించాడు. టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్, వెస్టిండీస్ క్రికెట్ దిగ్గజం బ్రియాన్ లారా తమ ఆల్‌టైమ్ ఫేవరేట్ క్రికెటర్లు అని చెప్పుకొచ్చాడు. తనకు పుల్ షాట్ అంటే చాలా ఇష్టమని పేర్కొన్నాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. జనవరి 15(గురువారం)న ప్రారంభమైన అండర్ 19 ప్రపంచకప్‌లో భారత్.. తమ తొలి మ్యాచ్‌ను అమెరికాతో ఆడింది. ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ(2) విఫలమైనా.. భారత్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ ద్వారా వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. అండర్ 19 ప్రపంచకప్ ఆడిన అతి పిన్న భారత ప్లేయర్‌గా నిలిచాడు. 14 ఏళ్ల 294 రోజుల వయసులో వైభవ్ సూర్యవంశీ అండర్ 19 ప్రపంచకప్ బరిలోకి దిగాడు. ఈ క్రమంలో కుమార్ కుశాగ్ర రికార్డ్‌ను అధిగమించాడు.

# రోహిత్ కెప్టెన్సీ కోల్పోవడంలో అజీత్ అగార్కర్, గంభీర్ పాత్ర



భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ సంచలన వ్యాఖ్యలు మ్‌ఇండియా స్టార్ ఆటగాడు రోహిత్ శర్మ వన్డే కెప్టెన్సీని కోల్పోవడం వ్యవహారంపై భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ సంచలన వ్యాఖ్యలు చేశాడు. గతేడాది రోహిత్ నాయకత్వంలో టీమ్‌ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గింది. అయినప్పటికీ అతడిని కెప్టెన్సీ నుంచి తప్పించడం వెనుక హైడ్రామా జరిగిందని అన్నాడు. రోహిత్ కెప్టెన్సీ కోల్పోవడంలో బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజీత్ అగార్కర్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పాత్ర ఉందని మనోజ్ తివారీ ఆరోపించాడు. తాజాగా జాతీయ మీడియా ఇంటర్వ్యూలో పాల్గొన్న తివారీ ఈ వ్యాఖ్యలు చేశాడు. భారత్?కు టీ20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ అందించిన ఉత్తమ కెప్టెన్ రోహిత్?ను అకస్మాత్తుగా నాయకత్వ బాధ్యతల నుంచి తప్పించడం సరైంది కాదని తివారీ అన్నాడు. ఇది కచ్చితంగా రోహిత్‌ను అవమానించినట్లేనని అసంతృప్తి వ్యక్తం చేశాడు. 'అగార్కర్ వ్యక్తిత్వం ఉన్నవాడు. అతడు డెసిషన్ మేకర్. ఎంతటి పెద్ద నిర్ణయాలు తీసుకోవడానికైనా అగార్కర్ వెనుకాడడు. అయితే ఇలాంటి నిర్ణయాన్ని మాత్రం అతడు ఒక్కడే తీసుకొని ఉండడు. ఈ నిర్ణయం వెనుక మరొకరు ఉండవచ్చు. అగార్కర్ చీఫ్ సెలెక్టర్ హోదాలో, కోచ్ సూచనల మేరకే ఈ నిర్ణయం తీసుకుని ఉండాలి. అందుకే దీనికి ఇద్దరూ బాధ్యులే' అని మనోజ్ తివారీ జఅయితే గతేడాది మార్చిలో ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గిన తర్వాత రోహిత్ మే నెలలో టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చేశాడు. కేవసం వన్డేలపైనే దృష్టి పెట్టాడు. ఈ క్రమంలోనే ఆసీస్ సిరీస్?కు సిద్ధమవుతుండగా రోహిత్?ను బీసీసీఐ కెప్టెన్ బాధ్యతల నుంచి తప్పించింది. యంగ్ బ్యాటర్ శుభ్?మన్ గిల్?ను మేనేజ్?మెంట్ వన్డే, టెస్టు ఫార్మాట్?కు కెప్టెన్?గా నియమించింది. పొట్టి ఫార్మాట్ టీ20లకు సూర్యకుమార్ యాదవ్ సారథిగా వ్యవహరిస్తున్నాడు.కాగా, రోహిత్ శర్మ 2021లో టీమ్‌ఇండియా ఫుల్?టైమ్ కెప్టెన్?గా బాధ్యతలు అందుకున్నాడు. .2022 టీ20 వరల్డ్?కప్?లో సెమీస్?లో భారత్ ఓడింది. కానీ ఆ తర్వాత వరుసగా ఆడిన మూడు ఐసీసీ టోర్నీల్లో రోహిత్ కెప్టెన్సీలోనే భారత్ ఫైనల్?కు వెళ్లింది. అతడి కెప్టెన్సీలో టీమ్‌ఇండియా తొమ్మిది నెలల వ్యవధిలో రెండుసార్లు ఐసీసీ టోర్నమెంట్ ఛాంపియన్?గా నిలిచింది. 2024 టీ20 వరల్డ్?కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీని నెగ్గింది. 2023 వన్డే వరల్డ్?కప్?లో ఓటమిలేకుండా ఫైనల్?కు చేరింది. కానీ తుదిమెట్టుపై ఆసీస్?ను ఢీ కొట్టిన భారత్ బోల్తా పడింది. దీంతో రన్నరప్?తో సరిపెట్టుకుంది. ?ఇక ఓవరాల్?గా అతడి కెప్టెన్సీ రికార్డ్ చూసుకుంటే, హిట్?మ్యాన్ సారథ్యంలో 56 వన్డేల్లో భారత్ ఏకంగా 42 విజయాలు సొంతం చేసుకుంది. మరో 12 మ్యాచ్?ల్లో ఓడింది. ఒక మ్యాచ్ టై కాగా, ఇంకో వన్డేలో ఫలితం తేలలేదు. ఇక టీ20లల్లోనూ రోహిత్ కెప్టెన్సీ రికార్డు ఘనంగానే ఉంది. 62 మ్యాచ్?ల్లో 49 టీ20ల్లో టీమ్‌ఇండియా విజయం సాధించింది. టీ20 ఫార్మాట్లో అతడి విన్నింగ్ పర్సంటేజ్ 79.03గా ఉంది.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609